జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 330 విశాఖపట్నం | శుక్రవారం 28 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00


# జగనన్న విదేశీ విద్యా దీవెన నిధులు జమ

## గురువారం క్యాంపు ఆఫీసులో బటన్ నొక్కి నిధులు జమ చేసిన జగన్




అమరావతి: పేద విద్యార్థులు సైతం ప్రపంచంలోని అగ్రశ్రేణి యూనివర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. సీఎం జగన్ గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు.

**357 మంది విద్యార్ధులకు రూ.45.53 కోట్లు**

దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. మంచి కాలేజీలలో సీట్లు వచ్చి కూడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ.. ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్ధులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్నిరకాలుగా తోడ్పాటు నిస్తుంది. వారికి ఒక భరోసా ఇస్తుంది. విదేశాల్లో ఉన్నత విద్యకోసం అటువంటి మంచి కాలేజీలలో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 357 మంది పిల్లలకు ఫీజుల కింది రూ.45.53 కోట్లు ఇవాళ పిల్లల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా ఎక్కడా వివక్ష, లంచాలు లేకుండా అమలు చేస్తున్నాం. ఏ ఒక్కరికైనా క్యూఎస్ లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిల్చిన టాప్ -50 విద్యా సంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా.. అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలు రూ.1.25 కోట్ల వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నాం. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు... వారి విమాన ఛార్జీలు, వీసా ఛార్జీల దగ్గర నుంచి మొదలుపెట్టి ప్రతి అడుగులోనూ వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నాం..

**టాప్ కాలేజీలు చూస్తే...**

ఈ టాప్ 50 కాలేజీలో చదవాలంటే... ఫీజులు ఏ రకంగా ఉన్నాయి ? ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు, పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా ? అని గమనిస్తే... చికాగోయూనివర్సిటీ 'బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో ఎంబీఏ రూ.1.32 కోట్లు, యూనివర్సీటీ ఆఫ్ మాంఛెస్టర్లో ఎంఎస్ రూ.1.02 కోట్లు, కార్నిగీ మిలన్ యూనివర్సిటీలో టెపర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఎంబీఏ రూ.1.16 కోట్లు, లండన్ బిజినెస్ స్కూల్లో ఎంబీఏ రూ.1.13 కోట్లు, కొలంబియా యూనివర్సిటీలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంఎస్ రూ.1.09 కోట్లు, ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్ లో ఎంబీఏ రూ.88 లక్షలు, హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో ఎంబీఏ) రూ.68.86 లక్షలు, ఎంఐటీలో స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజిమెంట్లో రూ.67 లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61 లక్షల నుంచి రూ.2.06 కోట్ల వరకూ ఫీజులు ఉన్నాయి. ఉదాహరణగా పది మంచి విద్యాసంస్థలు గురించి చెప్పాను.

# ఉగ్ర గోదావరి

## రెండో ప్రమాద హెచ్చరిక జారీ

## తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేని వర్షాలు..

## ఉగ్రరూపం దాల్చిన గోదారి..



భద్రాచలం: ఉపనదులు ఉప్పొంగుతున్నాయి.. గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. నదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టకుని మరీ కాలం వెళ్లదీస్తున్నారు. అటు భద్రాద్రిలో మళ్లీ ముంపు భయం వెంటాడుతోంది. ఇప్పటికే ఊరూవాడ తడిసిముద్దయ్యాయి. ప్రధాన నదులతో పాటు.. ఉపనదుల పొంగి పొర్లడంతో గ్రామాలు, పట్టణాలు నీటమునిగాయి. హనుమకొండ నీటికుండలా మారింది. భారీవర్షాలకు నిర్మల్ జిల్లా భైంసా పట్టణం నీట మునిగింది. చాలా గ్రామాలకు రాకపోకలు బంధం అయ్యాయి.భద్రాచలం - కొత్తగూడెం మధ్య వాహనాలకు కిన్నెరసాని బ్రేకులేసింది. హైదరాబాద్- వరంగల్ నేషనల్ హైవేను వరద నీరు ముంచెత్తింది. ఉదయం నుంచి వరదలో చిక్కుకున్న భూపాలపల్లి జిల్లా మోరంచపల్లిలో - సహాయకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వరదలో చిక్కుకుపోయిన గ్రామస్తుల్ని బోట్ల ద్వారా , హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.తెలంగాణలో రాగల మూడురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం గురువారం నాటికి బలహీనపడిందని, ప్రస్తుతం దక్షిణ ఒడిశా, పరిసరాల్లోని ఉత్తర ఆంధ్రప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్.. మరికొన్ని జిల్లాల్లోపరివాహక ప్రాంతాల్లో పడుతున్న వర్షాలతో ప్రాజెక్టుల్లోకి భారీగా వరద వచ్చిచేరుతోంది. ఇన్‌ఫ్లోస్ గంటగంటకూ పెరుగుతున్నాయి. కడెం ప్రాజెక్టుకు మళ్లీ ప్రమాదకర స్థాయిలో వరద పోటెత్తుతోంది. 16 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు.. లోతట్టు ప్రాంత ప్రజలను అలర్ట్ చేశారు.

భద్రాచలం దగ్గర కూడా గోదావరి ఉగ్రరూపం దాల్చింది. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. 48 అడుగులకుపైగానే మరో మూడురోజుల పాటు భారీ వర్షాలు పడతాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రాజెక్టుల భద్రత ఒక్కసారిగా చర్చనీయాంశం అయింది. స్థాయికి మించి కడెం వద్ద వరద వస్తోంది. ఇలాంటి పరిస్థితి మిగతా ప్రాజెక్టులకు వస్తే తట్టుకునే శక్తి వాటికి ఉందా? రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణ ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం అయింది.

## ప్రతిపక్ష కూటమి 'ఇండియా' పై

# ప్రధాని విమర్శలు



న్యూఢిల్లీ: ప్రతిపక్ష కూటమి 'ఇండియా' పై ప్రధాని మోడీ విమర్శనాస్త్రాలు సంధించారు. మంగళవారం జరిగిన బిజెపి పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. ప్రతిపక్షాల కూటమికి సరైన దిశ లేదని అన్నారు. ఇటీవల 26 ప్రతిపక్ష పార్టీలు 'ఇండియా' పేరుతో కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇండియన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందంటూ 'ఇండియా'పై విమర్శలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ లాంటి పార్టీలను కూడా విదేశీయులు కూడా ప్రారంభించారని, దేశం పేరును వాడుకుని ప్రజల్ని తప్పుదోవ పట్టించలేరంటూ ప్రధాని తన అక్కసును వెళ్లగక్కారు.

## ప్రధాని విమర్శలను తిప్పి కొట్టిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. మణిపూర్ గాయాన్ని నయం చేయడానికి తమ ప్రతిపక్ష కూటమి ఉందని అన్నారు. మణిపూర్‌లో భారతదేశ సిద్ధాంతమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని పునర్‌నిర్మిస్తామని స్పష్టం చేశారు. "ప్రధాని గారూ.. మీరు ఎలా కావాలంటే అలా పిలవండి. మేము ఇండియా. మణిపూర్ గాయాన్ని నయం చేయడానికి, ప్రతి మహిళ, చిన్నారుల కన్నీరు తుడిచేందుకు మా కూటమి ఇండియా ఉంది. ప్రజలందరి ప్రేమ, శాంతిని, తిరిగి తీసుకువస్తాం. మణిపూర్‌లో భారతదేశ ఆత్మను పునర్‌నిర్మిస్తాం " అని ట్వీట్ చేశారు. ఇండియన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందంటూ ప్రతిపక్షాలపై ప్రధాని అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే.

# మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపు కేసు సీబీఐకి అప్పగింత!



న్యూఢిల్లీ: మణిపూర్‌లో ఇద్దరు మహిళలను అల్లరి మూకలు నగ్నంగా ఊరేగించిన కేసును కేంద్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేసు విచారణను రాష్ట్రం వెలుపల నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. అస్సాంలోని కోర్టు ఈ కేసు విచారణను చేపట్టే అవకాశముంది. మహిళల నగ్న ఊరేగింపును వీడియో తీసేందుకు ఉపయోగించిన మొబైల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మీతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇద్దరు మహిళలను అల్లరిమూకలు నగ్నంగా ఊరేగించడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. పార్లమెంట్‌ను సైతం ఈ ఘటన కుదిపేసింది. పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం కూడా ప్రవేశపెట్టాయి. మణిపూర్‌లో పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రతిపక్ష ఎంపీలు ఈ నెల 29, 30న ఆ రాష్ట్రంలో పర్యటించనున్నారు.




## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన టిడిపి నేతలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 27 ( ప్రజా పాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా టిడిపి నేతలు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, మాజీ ఏఎంసీ లింగ వెంకటేశ్వర్లు, జిల్లా ముదిరాజుల సాధికార సమితి కన్వీనర్ మారుబోయిన శ్రీనివాసరావు, జి.పి కుమార్, భాష, సుభాని తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ని అన్నారు. శాస్త్రవేత్తగా, భారత రాష్ట్ర పతిగానే కాకుండా అరుదైన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. చివరి క్షణం వరకూ దేశం కోసం.. సమాజ శ్రేయస్సు కోసం.. యువత భవిష్యత్తు కోసం తపించారు భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలాం ని అన్నారు.

## అధికార పార్టీ దౌర్జన్యాల నుండి మా ఇంటి జాగాను కాపాడండి



తిరుపతి జిల్లా, ఎర్రవారిపల్లెం మండలం, ప్రజాపాలన న్యూస్: నెరబైలు పంచాయతీ, బిజ్జే పల్లి విలేజ్ లో వైఎస్ఆర్సిపి కార్యకర్త జె.బసవయ్య, ఆశా వర్కర్ శివపద్మావతి వీరు ఇద్దరు కలిసి సింగరి నాగభూషణ్ అతని ఇంటి ముందు జాగా ఇవ్వను అన్నందుకు దౌర్జన్యం చేసి అతనిని తీవ్రంగా కొట్టడం జరిగింది. దీనిపైన అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా మహాకవి కత్తి పద్మారావు జన్మదిన వేడుకలు




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : అభినవ అంబేద్కర్ మహాకవి కత్తి పద్మారావు జన్మదినోత్సవ వేడుకలు విజయవాడ రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు . ఈ సభకు జి .పాపారావు సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ సెక్రటరీ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ,పంతగాని రమేష్ ఎబిఎస్ పార్టీ అధ్యక్షులు, సువర్ణరాజు,దుంగా రత్న ప్రదీప్ ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అససియేషన్ అధ్యక్షులు,శికినం షలేము రాజు సుమ మాల ప్రధాన కార్యదర్శి గడ్డం విజయరావు టి .కృష్ణ సిహెచ్.కృపయ్య యస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసారు .29 న పొన్నూరు లో జరిగే కులనిర్మూలన సభకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు .

## వైయస్సార్ భీమా తక్షణ సాయం రూ.10000/లు అందజేత



ఆగిరిపల్లి, జులై 27, ప్రజాపాలన(ప్రతినిధి): మండల పరిధి ఈదులగూడెం గ్రామంలో గత శనివారం గ్రామమాజీ వార్డు సభ్యులు ముల్లంగి బాబురావు అనారోగ్యంతో మృతి చెందాడు గురువారం ఈదులగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి , వైయస్సార్ భీమా క్రింద లక్ష రూపాయలు వచ్చే క్రమంలో ,తక్షణ సాయం కింద పదివేల రూపాయలను బాబురావు సతీమణి ముల్లంగి సుమతి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరేపల్లి రామకృష్ణ మరియు ఉపాధ్యక్షులు శ్రీ పెనుముచ్చు రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ నందూరు భాస్కర్ ప్రసాద్, గ్రామసచివాలయ సోషల్ వెల్ఫేర్ అధికారి నాగరాజు,వాలంటీర్ ముల్లంగి భరత్ భూషణ్ తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊట్లవారిపల్లిలో ఆగస్టు 6 నుంచి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

**వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి**



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పాకాల మండలం ఊట్లవారి పల్లి ఆనందగిరి క్షేత్రంలో ఆగస్టు 6వతేదీ నుంచి 10వతేదీ వరకు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారికి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మహా సముద్రం పట్టాభిరెడ్డి కమిటీ సభ్యులతో కలసి గురువారం తుమ్మలగుంట గ్రామంలో ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆనందగిరి క్షేత్రం నుంచి తీసుకువెళ్లిన తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచించారు. అనంతరం ఆలయం వద్ద నిర్మాణంలో వున్న 54అడుగుల శ్రీ సుబ్రమణ్య స్వామి విగ్రహ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీయగా అతి త్వరలో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నమని పట్టాభిరెడ్డి వెల్లడించారు. పాకాల, పులిచెర్ల, చంద్రగిరి, పూతలపుట్టు, పెనుమూరు, ఐరాల మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అక్కడకు వచ్చే అవకాశం ఉండటంతో ఎవ్వరికీ ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

బ్రహ్మోత్సవాల వివరాలు..

ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆగస్టు 6వ తేదీ ఆదివారం వినాయకుని పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆదివారం రాత్రి మూషిక వాహనంపై స్వామి వారిని ఊరేగించనున్నారు. ఆగస్టు 7వతేదీన సోమవారం నందివాహనంపై శ్రీపార్వతీ పరమేశ్వర్ల ఊరేగింపు చేయనున్నారు. ఆగస్టు 8వతేదీన మంగళ వారం ఉదయం స్వామి, అమ్మవార్ల దేవతామూర్తులకు భరణి అభిషేకం నిర్వహిస్తారు. అలాగే సాయంకాలం భరణి దిపోత్సవం అట్టహాసంగా చేపట్టనున్నారు. మంగళ వారం రాత్రికి నెమలి వాహనంపై శ్రీ సుబ్రమణ్య స్వామి ఊరేగింపు జరుగుతుంది. ఆగస్టు 9వ తేదీన బుధవారం ఆడికృత్తిక మహోత్సవం జరుగుతుంది. అదే రోజున రాత్రి 9 గంటలకు పుష్పపల్లికీ సేవ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 10వ తేదీన స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం తర్వాత ఉత్సవాలను ముగించనున్నారు.

# హలో మాదిగ.. చలో హైదరాబాద్

**మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి**



పల్నాడు జిల్లా . నరసరావుపేట. జూలై 27 (ప్రజా పాలన ప్రతినిధి) :నరసరావుపేట పట్టణం లోని విజయ రెసిడెన్సి హాల్ లో మ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ మాదిగ యువసేన ,నూతన నాయకత్వంతో మీడియా సమావేశం నిర్వహించారు.హలో మాదిగ,,,, చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం .విశ్వరూప మహాసభకు, పని విధా నీ పరివేరక్షణ మమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ.ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జి లు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ABCD వర్గీకరణ రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ తో,మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ బిడ్డ కుటుంబ సమేతంగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆగస్టు రెండో వారంలో నిర్వహించబోతున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని, యావత్ భరత్ దేశంలో ఉన్నటువంటి మాదిగ జాతి ఒక వేదికపై వచ్చి ఆకాంక్ష ఐక్యతను ప్రదర్శించాలని, వర్గీకరణ సాధించేంతవరకు మాదిగ జాతిని చైతన్యం చేస్తూ మందకృష్ణ మాది నాయకత్వంలో పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలోఎంఎస్పి కనుమూరి కోటేశ్వరరావు మాదిగ పల్నాడు జిల్లా కన్వీనర్లిమల్లవరపు బాబు మాదిగ ఎం ఎస్ పి, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చిరుగూ రి నాగరాజు మాదిగ కార్యవర్గ సభ్యులు, రాములు మాదిగ పల్నాడు జిల్లా సీనియర్ నాయకులులిమక్కెన పుట్టయ్య మాదిగ ఎంఎస్పి రొంపిచర్ల మండలం అధ్యక్షులు, నిదనపు ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు, అరివేణి నాగేంద్రబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు, బూదాల విజయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ టౌన్ అధ్యక్షులులి దావల చిట్టి మాదిగ ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు, గుండెపోగు దినేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు,లిఅచ్చు కట్ల నాగేశ్వరావు మాదిగ, బూదాల ఏసేలు మాదిగఈ సమావేశంలో మాదిగ విద్యార్థులు మాదిగ యువసేన నాయకులు సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో మహాశక్తి కార్ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ప్రజాపాలన న్యూస్: టిడిపి కార్యకర్తలతో పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ మ్యానిఫెస్టో పై సుదీర్ఘంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ తొలి అజెండా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా ఆర్థికంగా పేదలను సంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ఆచరణాత్మకమైన పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం అనే పునాదులపై ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 28-05-2023 ప్రణాళికలను మొదటిగా ప్రకటించారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి టిడిపి పాలనతోనే సాధ్యమన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంత మందికి పిల్లలకు సంవత్సరానికి "15"వేల రూపాయల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తామని,18 సంవత్సరముల నుండి 59 సంవత్సరముల వయసు వారికి ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి నెలకు "1500"రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. సంవత్సరానికి "3" గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ప్రతి ఇంటికి మంచినీటి కులాయి ద్వారా సురక్షిత నీరు అందజేస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి "20"వేల రూపాయలు ఖాతాలో వేస్తారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేవరకు "3" వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రతి ఇంటికి పంచి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేయాలని పులివర్తి నాని గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలుగుదేశం కుటుంబ సభ్యులకి పిలుపునిచ్చారు.

## టీటీడీ అటవీ కార్మికులకు సంఘీభావం తెలియజేసిన తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని



తిరుపతి, ప్రజాపాలన న్యూస్: గురువారం ఉదయం తిరుపతిలో టీటీడీ పరిపాలన భవనం ముందు నిరసన చేపడుతున్న ఒప్పంద అటవీ కార్మికులకు సంఘీభావం తెలియజేసిన తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని అనంతరం టిటిడి పరిపాలన భవనం నుండి అలిపిరి సమీపంలో ఉన్న టీటీడీ అటవీ శాఖ కార్యాలయం వరకు కార్మికులతో కలిసి పులివర్తి నాని గారు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు ఒప్పంద కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయపరమైన కోరికలను తీర్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .

## ఆధునికీకరణ దిశగా అహోబిల దేవాలయ పరిపాలన

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధునిక సాంకేతికత దిశగా అడుగులు వేస్తున్నది. ఏటా లక్షల్లో విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఆలయ పరిసరాల శుభ్రత, భక్తుల భద్రత కోసం ఆలయ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికుల వారు నిర్ణయించారు. ఎంటర్ప్రైజ్ రిసోర్సు ప్లానింగ్ (సంస్థ వనరుల ప్రణాళిక) ద్వారా ఆలయ వ్యహారాలన్నింటిని మొత్తం మూడు దశలలో పూర్తిగా డిజిటలైజ్ చేయనున్నారు. మొదటి దశలో వెబ్సైట్ రూపొందించి భక్తులు ఆన్లైన్ లో సేవల నమోదు, కార్యాలయ వ్యవహారాలన్నీ ఆన్లైన్ లో జరుపుకునే విధంగాను, ఎలెక్ట్రానిక్ భద్రత వ్యవస్థలను ఏర్పాటు చేసే పనులను పూర్తిచేస్తారు. రెండవ దశలో మొదటి దశ పనులను మరింత బలోపేతం చేస్తూ సీసీటీవీ కెమెరాలను, ప్రజా సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేసి భక్తుల భద్రతలపై దృష్టి సారిస్తారు. మూడవ దశలో స్మార్ట్ లైటినింగ్, వీడియో వాల్స్ ఏర్పాటు ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నారు. అహోబిల క్షేత్రం కాలాంతరంలో ఎన్నో మార్పులకు గురి అయినదని, ప్రతి మార్పు క్షేత్రాభివృద్ధికి దోహదపడిందని మఠాధిపతి పేర్కొన్నారు. తనకు పూర్వం ఉన్న పీఠాధిపతుల బాటలోనే తాను కూడా నడుస్తూ క్షేత్రాభివృద్ధికి పాటుపడతామన్నారు. అహోబిల నరసింహ స్వామి వారి దయతో భక్తులకు సరైన సౌకర్యాలు కల్పిస్తూ, వారికి భద్రత, ఆధ్యాత్మిక అనుభూతిని పెంచాలని ఆకాంక్షించారు. ఒకవైపు ప్రాచీన సంప్రదాయాలను కొనసాగిస్తూనే, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు మెరుగైన సేవలు అందించడం శ్రీ అహోబిల మఠం ముఖ్య ఉద్దేశమని పీఠాధిపతి వారు పునరుద్ఘాటించారు.

## ఘనంగా నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు యస్ యస్ బాజి జన్మదిన వేడుకలు



వత్సవాయి జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి:నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అ ధ్యక్షులు యస్ యస్ బాజి పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు షేక్ బాజి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వే డుకలు కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. రా ష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా నేను ఉ న్న అని దూదేకుల కులానికి ఒక భరోసా ఉండే వ్యక్తి రా ష్ట్రంలో ప్రతి జిల్లాలో కమిటీ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించడం ఒక్క యస్ యస్ బాజికి సొంతం. అ లాగే ఎలాంటి కుల సమస్యలు ఉన్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దృష్టికి తీసుకొని వెళ్లి ని రంతరము అహర్నిశలు దూదేకుల కులానికి ఒక భరో సా ఇస్తున్నా రాష్ట్ర అధ్యక్షులు యస్ యస్ బాజి నే తృత్వంలో పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది అని. అలాగే ఈ ప్రాంతంలో మా లాంటి వారిని గుర్తిం చి కమిటీలో సభ్యులుగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులకి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజు ల్లో మీరు చేస్తున్న సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి ఉన్నత స్థాయిలో ఉండాలని కొరుకుంటున్నారు అలా గే త్వరలో మా జిల్లా ప్రాంతంలో త్వరలో ఒక మీటిం గ్ ఏర్పాటు చేసి సమస్యలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కారం కోసం నా వం తు కృషి చేస్తానని తెలిపారు.

### వినుకొండలో టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకులు దాడిని ఖండించిన నరసరావుపేట టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 27 ( ప్రజా పాలన ప్రతినిధి): వినుకొండలో టీడీపీ కార్యకర్తల పై వైసీపీ దాడిని ఖండించిన నరసరావుపేట టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు. గురువారం వినుకొండలో టిడిపి కార్యకర్తపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండించారు . ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూపల్నాడులో శాంతిభద్రతలు గాలికొదిలేశార ని ,వైసీపీ దాడులు చేయడం,టీడీపీ శ్రేణుల పై తప్పుడు కేసులు పెట్టడం పల్నాడులో పరిపాటిగా మారిందని అన్నారు.వైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలే తరిమి కొడతార ని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.

## నూతన పాలసీ జీవన్ కిరణ్ బ్రోచర్ ఆవిష్కరణ



గోకవరం జులై 27 ప్రజాపాలన : గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ కే విద్యాసాగర్ జీవన్ కిరణ్ పాలసీ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేజర్ మాట్లాడుతూ జీవన కిరణ్ పాలసీ అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ రిస్క్ కవర్ చేయబడుతుందని, ఇది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయసు కలవారు ఈ పాలసీ తీసుకువచ్చుని, మినిమం రిస్క్ కవరేజ్ 15 లక్షలు. ఈ పాలసీ ప్రీమియం చెల్లింపు ఆరు నెలలు, సంవత్సరం లేదా సింగల్ ప్రియముగా చెల్లించవచ్చుని, పాలసీ టర్మ్ మినిమం 10 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ప్రసన్నకుమార్, ఆఫీసర్స్ శ్రీనివాస్, స్వరాజ్యలక్ష్మి, ఆఫీస్ సిబ్బంది వెంకట్రావు, చక్ర శ్రీను, ఆనంద్, విజయ్ కుమార్, రాధాకృష్ణ, ఎల్ఐసి ఏజెంట్స్ జి బాబ్జి, యమ్ రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పెంచుకోవాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం, కలెక్టరేట్ జూలై 27 ప్రజాపాలన :జిల్లాలో చాలచోట్ల భూముల ధరలు ప్రభుత్వం నిర్దేశిత రేటుకు మార్కెట్ రేటుకు, 40 నుంచి 50 శాతం వ్యత్యాసం పలుకుతుందని, అంత భారీ రేట్లు పలుకుతున్నప్పుడు ఆదాయం ఎందుకు పెంచుకోకూడదంటూ కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ప్రశ్నించారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన రిజిస్ట్రేషన్ శాఖ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. రాజాబాబు రిజిస్ట్రేషన్ అధికారులకు జిల్లాకు సంబంధించిన విషయాలతో పాటు గన్నవరంకు చెందిన భూముల విషయమై పలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ సంబంధించి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రవీంద్రనాథ్, జిల్లా రిజిస్టర్ విఎస్ఆర్ ప్రసాద్, గన్నవరం సబ్ రిజిస్టర్ కే. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా నీట మునిగిన పంటపొలాలను సందర్శించిన కాగిత కృష్ణ ప్రసాద్



పెడన , జూలై 27 ప్రజాపాలన :పెడన మండలం చెన్నూరు గ్రామ పంచాయతీ లో అకాల వర్షాల కారణంగా నీట ములిగిన పంటపొలాలను సందర్శించి రైతులను పరామర్శించిన పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పెడన మండలం అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్, కార్యదర్శి శీరం ప్రసాద్, జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, కాగిత వాసు, పొలాగని రాంబాబు, కేదార్, మురాల ఫణి, బోడుగు వంశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నూరు శేఖర్, పంద్రాజు హరిబాబు, యర్రం శెట్టి వీరబాబు, యుద్ధగిరి నాని, ఉమ్మడిశెట్టి నాగ శివ,, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళన




నూజివీడు, జూలై 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏపీ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ ఉద్యోగులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెలలో అందించవలసిన పిఆర్సి, పే స్కేల్ లను తక్షణమే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తమకు అనుకూలంగా వన్ మాన్ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగులకు అన్యాయం చేసే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి న్యాయమైన విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని నినాదించారు.

## భారతదేశానికి నిబద్ధతతో నిస్వార్థంగా విశేష సేవలందించిన మహనీయుడు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 27 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రముఖ శాస్త్ర వేత్త, భారతదేశానికి నిబద్ధతతో నిస్వార్థంగా విశేష సేవలందించిన మహనీయుడు, మహామనిష, మాజీ రాష్ట్రపతి భారతరత్న, డా?? ఏ.పి.జె. అబ్దుల్ కలాం కి ఘననివాళి. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా ఏ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం దేశ పౌరులందరికీ ఆదర్శమని, ప్రపంచం కొనియాడిన ఒక ధృవతార. మహానుభావుడు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారి 8వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి అర్పించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం 8వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పల్నాడు బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన విగ్రహానికి మైనార్టీ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏ.పి.జె అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ ఓ సామాన్య కుటుంబంలో జన్మించి కష్టపడి చదువు కొని తన కష్టం, తెలివితేటలతో రాజకీయంగా, ఆర్థిక వెనుదన్ను లేకుండానే దేశంలోని అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్పవ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. దేశ రక్షణ రంగానికి కావల్సిన మిస్సైల్ అభివృద్ధితో పాటు హృద్రోగులకు కావాల్సిన స్టంట్లను అతి తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకొచ్చిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అన్నారు. రాష్ట్రపతిగా కేవలం రెండు సూట్ కేసులతో పదవిని చేపట్టి ఎటువంటి గొప్పలకు పోకుండా తిరిగి పదవీ విరమణ వేళ అవే సూట్కేసులతో వెళ్లిన వ్యక్తిగా కొనియాడారు. ఆయనను స్మరించుకోవటం ఒక అదృష్టంగా భావిస్తూ ఆయన విగ్రహాన్ని నరసరావుపేట పట్టణంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం చిన్నతురకపాలెం గ్రామంలో ఇటీవల నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపించేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాభేగం ఖాజావలి , షేక్ ఖాదర్ బాషా , సయ్యద్ ఖాదర్ బాషా , పొదిలి ఖాజా , వరవకట్ట బుజ్జి , బాబు , పాలపర్తి వెంకటేశ్వర్లు , రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా , వేముల శివ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కథల పోటీలు..



మచిలీపట్నం టౌన్ జులై 27 ప్రజాపాలన:విద్యార్థులలో సృజనాత్మక శక్తులు పెంపొందించేందుకు, ధార్మిక చింతన అలవడేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, ధర్మ ప్రచార పరిషత్ నిర్వహిస్తున్న కథల పోటీలు ద్రోహదపడతాయాని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ అన్నారు. టి.టి.డి.ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం గ్రంథాలయంలో మచిలీపట్నంలోని కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు జూనియర్స్ మరియు సీనియర్కు కథల పోటీలను నిర్వహించారు. ఈ పోటీను రవికుమార్ ప్రారంభించారు. సీనియర్స్ విభాగంలో 62మంది, జూనియర్స్ విభాగంలో 37మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవంలో రవికుమార్ మాట్లాడారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలో వివిధ మండలాల నుంచి విద్యార్థులు పాల్గొనటం అభినందనీయమన్నారు. టి.టి.డి.ధర్మప్రచార పరిషత్ సూపరింటెండెంట్ కాంతికుమార్ మాట్లాడుతూవివిధ పీఠాల అధిపతుల సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఈ పోటీలు జిల్లాకేంద్రాలలో నిర్వహిస్తునామన్నారు. మచిలీపట్నం డి.వై.ఇ.ఒ. యు.వి.సుబ్బారావ్ విజేతలకు నగదుబహుమతులు ప్రసంసా పత్రాలు అందజేసారు. ప్రధమ బహుమతిగా 1000/- రూపాయిలు,ద్వితీయ బహుమతిగా రూ.750/-, తృతీయ బహుమతిగా రూ.500/-లు అందించారు. 5గురువిద్యార్థులకు రూ.200/-లు చొప్పున కన్సలేషన్ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలోటి.టి.డి. ధర్మప్రచార పరిషత్ అసిస్టెంట్ ప్రోగామ్ ఆఫీసర్ సి.బి.కె. ప్రసాద్, టి.టి.డి. సేవకులు తురగ ప్రసాద్, ముదిగొండ శాస్త్రి, జొన్నలగడ్డ మాధవి, పోతుకూచి ఆంజనేయులు, లక్ష్మీకాంతం,తదితరులు మాట్లాడారు.

## దళితవాడలో సిసి రోడ్లు నిర్మించండి



గోకవరం జూలై 27 ప్రజా పాలన: గోకవరం మండలంలోని కామరాజుపేట గ్రామంలో దళితవాడలో సిసి రోడ్లు నిర్మించాలని ఆ గ్రామ దళితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు గ్రామంలోని దళితవాడలో సుమారు 30 సంవత్సరాల కిందట సిసి రోడ్లు వేయడం జరిగిందని అప్పటినుండి తిరిగి ఆ రహదారులు వైపు ఎవరు చూడలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం ఆ రహదారులు గోతులపడి సిసి రోడ్లు ఆనమాలు ఏమీ కనిపించడం లేదు అని అంటున్నారు. సుమారు 30 సంవత్సరాల కిందట అప్పటి గ్రామ సర్పంచ్ ముక్క రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో దళితవాడలో సిసి రోడ్లు వేయడం జరిగింది అన్నారు 30 సంవత్సరాల తర్వాత ఆ రహదారులు గోతులు పడి వాటిలో నీరు చేరి రహదారి ఎక్కడ కనిపించడం లేదు. శిఖరావస్తు చేరుకోవడంతో ఆ సిసి రోడ్లు పై ప్రయాణించడం కత్తి మీద సాములా తయారయింది అని అన్నారు. రాత్రి వేళలో ఆ సిసి రోడ్లు పై వాహనాలపై వెళ్లేటప్పుడు గోతుల్లో పడి పలువురు గాయాలు పాలవుతున్నారు. ఈ విషయమై గ్రామంలోని ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు స్పందించడం లేదు అని అన్నారు. కావున మండలంలోని ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద కామరాజుపేట గ్రామంలోని దళితువాడలో తక్షణమే సిమెంట్ రోడ్లు వేసి దళితులు ఆ మార్గం సుఖంగా ప్రయాణం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని దళితులు ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాతృ వియోగం పొందిన సినీ నిర్మాత కు టీడీపీ ఎమ్మెల్యే ల పరామర్శ



పర్చూరు, జూలై 27, ప్రజాపాలన : మాతృ వియోగంతో ఆవేదన తో ఉన్న, ప్రముఖ సినీ నిర్మాత చెరుకూరి సుధాకర్, చెరుకూరి అనిల్ లను, టీడీపీ ఎమ్మెల్యే లు పరామర్శించి, ఓదార్చారు. సినీ నిర్మాత సుధాకర్ మాతృమూర్తి స్వర్గీయ చెరుకూరి లక్ష్మి చిత్రపటానికి, తెలుగుదే శం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పూలమాలవేసి, నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో, ఎమ్మెల్యే ఏలూరితో పాటు, అద్దంకి శాసనసభ్యులు గొట్టి పాటి రవికుమార్, రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ లు కూడా ఉన్నారు.

## మొన్న నరసరావుపేట... నేడు వినుకొండ ఎమ్మెల్యే పై వైసీపీ నాయకులపై టిడిపి వర్గీయులు దాడి






పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 27 (ప్రజా పాలన ప్రతినిధి) ఈ దృశ్యాలు మీరే చూడండి ప్రజలారా వినుకొండ ఎమ్మెల్యే పై తెలుగుదేశం పార్టీ వినుకొండ ఇంచార్జ్ జీవి ఆంజనేయులు వర్గీయులు దాడి అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వినుకొండలో తెలుగుదేశం పార్టీ రౌడీ మూకలు దాడి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై జీ.వి ఆంజనేయులు దాడిని ఖండించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పై జీ.వి ఆంజనేయులు అతని అనుచరులు, కార్యకర్తలు దాడి చేయడం చాలా బాధాకరమైన విషయం దీన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. యువగళం విజయవంతం చేయడం కోసమే తన కార్యకర్తలని రెచ్చగొట్టే రాజకీయం చేస్తున్నారు. ఇటీవల నరసరావుపేటలో అరవింద బాబు...ఇప్పుడు వినుకొండలో జీ.వి ఆంజనేయులు...,ఇలా తెదేపా వర్గీయులు వైసిపి పార్టీ మీద అసత్య ఆరోపణలు, దాడులు చేయటం సరైన పద్ధతి కాదు అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు ఏపీ జే అబ్దుల్ కలాం: మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధిభారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తె దేపా మైనారిటీ నేతలు, తెదేపా నేతలతో కలిసి వారి కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూశాస్త్రవేత్తగా, భారత రాష్ట్రప తిగా నే కాకుండా అరుదైన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా చరిత్రలో నిలిచిపోయారు ఏపీజే అబ్దుల్ కలాంఅ న్నారుశాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారుచివరి క్షణం వరకూ దేశం కోసంసమాజ శ్రేయస్సు కోసం.. యువత భవిష్యత్తు కోసం తపించారన్నారు

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వాములు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 28, జులై 2023

# పెత్తందార్ల కోసమే అసైన్డ్ చట్ట సవరణ !

అసైన్డ్ భూములపై, పేదలకు భూ పంపిణీ కోసం అధ్యయనం చేయడానికి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో 13 మంది ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో 2022 అక్టోబర్‌లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ తమిళనాడు, కర్నాటకలో అధ్యయనం చేసి 10 నెలల అనంతరం ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను ఇప్పటికీ బహిరంగపరచలేదు. 1954 నుంచి 2002 మధ్య అసైన్డ్ భూములు పొందిన దళితులు, పేదలకు పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పించాలని ఇటీవలి మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూమిని ఎవరికైనా అమ్ముకోవచ్చు, ఎవరైనా కొనుక్కోవచ్చుని చట్ట సవరణ చేశారు. ఈ నిర్ణయం వల్ల 15 లక్షల 21 వేల కుటుంబాలు పేదరికం నుంచి సంపన్నులుగా మారుతారని పాలకవర్గాలు ఊదర కొడుతున్నాయి. ఈ చట్ట సవరణ వల్ల ఎవరికి లాభం? ఎవరికి నష్టం? ఒకసారి పరిశీలిద్దాం. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఉద్యమ పోరాటాల ఫలితంగా సుమారు 58 లక్షల ఎకరాలు ప్రభుత్వం పేదలకు భూమి అసైన్ చేసింది. ఈ భూమిలో కొంత పెత్తందార్లు, పలుకుబడి కల్గినవారు దౌర్జన్యంగా పేదల నుంచి లాగేసుకుంటుంటే ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి, భూమి తిరిగి పేదలకు చెందేలా 1977లో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎస్.ఆర్. శంకరన్ ప్రభుత్వాన్ని ఒప్పించి పిఓటి యాక్ట్ 9/77 అసైన్డ్ చట్టం తెచ్చారు. ఈ చట్టం ప్రకారం భూమి లేని పేదలు రెండున్నర ఎకరాలు మాగాణి, ఐదెకరాలు మెట్ట పొందవచ్చు. మించి ఉన్నవారు అసైన్డ్ భూములు పొందడానికి అనర్హులు. అసైన్డ్ భూముల్ని పొందిన వారు, వారి వారసులు అనుభవించాలి కాని అమ్మకాలు, కొనుగోలు చేయరాదు. ఎవరైనా బలవంతంగా, దౌర్జన్యంగా దళితులకు ఇచ్చిన భూములను కొన్నా, అన్యాక్రాంతం చేసినా శిక్షార్హులు. భూమిని కోల్పోయిన దళితులు తిరిగి మా భూమి మాకు కావాలని వారు గాని, వారి వారసులు గాని ప్రభుత్వాన్ని కోరితే తిరిగి అప్పగించాలి. అధికారులు ఈ పని చేయకపోతే చట్టరీత్యా శిక్షార్హులు. చివరికి కోర్టుల ద్వారా పేదలు తిరిగి ఆ భూమిని పొందవచ్చు. ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే అసైన్డ్ చట్టం దళితుల భూములకు కవచ కుండలాల వంటిది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన చట్టాన్ని మరింత బలోపేతం చేసి అమలు చేయాల్సిందిపోయి పాలకవర్గాలు భూస్వాముల ఒత్తిడికి తలొగ్గి దళితులకు ద్రోహం చేస్తున్నాయి.అసైన్డ్ చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నా, ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 25 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు 2006లో కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చి, ఈ భూములన్నీ తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి 2006 మార్చిలో అసెంబ్లీలో మాట్లాడుతూ మాతండ్రి రాజారెడ్డి కూడా తెలిసో తెలియకో 300 ఎకరాలు అసైన్డ్ భూములు పొందారు. కాబట్టి తక్షణమే ఈ భూములను తిరిగి ఆ పేదలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అప్పుడు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు కూడా నెల్లూరు జిల్లా బాలాయిపాలెం మండలంలో సుమారు 500 ఎకరాలు బినామీ పేర్లతో అనుభవిస్తున్నారని ఇలాంటి అన్యాక్రాంతమైన భూములను గుర్తించి ఆర్నెల్ల లోపు తిరిగి కోల్పోయిన పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలను బుట్టదాఖలు చేసి అన్యాక్రాంతమైన భూములు పరిశ్రమల కోసం, విద్యాలయాల కోసం, ఉద్యానవనాల కోసం వినియోగిస్తే ఆ భూములు వారికే క్రమబద్ధీకరిస్తూ అసైన్డ్ చట్టం సెక్షన్ 4-బిని సవరించి పేదలకు తీవ్ర అన్యాయం చేశారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో 15,21,160 కుటుంబాలకు చెందిన 27,41,697 ఎకరాలకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోంది. మరి యాజమాన్యపు హక్కులు భూమి పొందిన నిజమైన దళితులకు కల్పిస్తారా? లేదా దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూస్వాములకు కల్పిస్తారా? ప్రభుత్వం నియమించిన కమిటీ చెప్పాలి. భూమి వివరాలను బహిరంగపరచాలి. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో డెల్టా, పారిశ్రామిక, నేషనల్ హైవే, ఎస్ఇజెడ్, సముద్రతీర ప్రాంతంలో పేదల నుంచి బలవంతంగానూ, పావలో పాతికో ఇచ్చి విలువైన భూములను భూస్వాములు, రాజకీయంగా పలుకుబడి కల్గిన వారు అనుభవిస్తున్నారు. చైతన్యవంతమైన పేదలు అసైన్డ్ చట్టం ప్రకారం భూముల కోసం అంతిమంగా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూస్వాములు తిరిగి భూమిని పేదలకు ఇవ్వకుండా ఉండడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. దీనికి తలొగ్గి అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఉదాహరణకు ఏలూరు జిల్లా దోసపాడు, అనంతపురం జిల్లా ముకుందాపురం, కృష్ణా జిల్లా ఇలపర్రు, కడప జిల్లా కాశినాయనా గ్రామాలకు చెందిన అసైన్డ్ భూములను విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మొదలగు ప్రాంతాలకు చెందిన భూస్వాములు వందలాది ఎకరాలు అక్రమంగా అనుభవిస్తున్నారు. అలాగే వాన్‌పిక్‌కు ఇచ్చిన 13వేల ఎకరాల అసైన్డ్ భూములను, అమరావతిలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు అక్రమంగా అనుభవిస్తున్న రెండువేల ఎకరాల అసైన్డ్ భూములు వంటి వాటిని తిరిగి పేదలకు ఇస్తారా? లేదా వారికే కట్టబెడతారా? అనేది ప్రశ్నార్థకం.ప్రస్తుతం ప్రభుత్వం చెప్తున్న మాటలు నమ్మి మా భూములకు హక్కులు రావడంతో మేము అమ్ముకోవచ్చు, కోటీశ్వర్లు కావచ్చు అని నమ్మేవారు ఉన్నారు. ఇది పచ్చి దగా, ఎందుకంటే అసైన్డ్ చట్టం అమలులో ఉండగానే పెత్తందార్లు పేదల భూములను అనుభవిస్తున్నారు. రేపు ఈ చట్ట సవరణ అమలులోకి వస్తే ఈ రాష్ట్రంలో ఒక్క దళితుడి చేతిలో సారెడు భూమి కూడా మిగలదు. ప్రభుత్వ లెక్కలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల లెక్కల ప్రకారం సుమారు 15లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు తెలుస్తోంది. ఈ వివరాలను బయట పెట్టాలి. చట్టానికి విరుద్ధంగా భూమిని అక్రమంగా అనుభవిస్తున్న వారి నుంచి తిరిగి తీసుకోవాలి. ఒకవేళ అసైన్డ్ భూమి పొందిన దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు తమ అవసరాల కోసం అమ్ముకుంటే అటువంటి భూమిని ప్రభుత్వమే కొని అదే గ్రామంలో భూమి లేని పేదలకు పంచాలి. అంతేకాని కూలీలను రైతులుగా మారుస్తానని మాయ మాటలు చెప్పి, చట్టాన్ని సవరించి అక్రమంగా అనుభవిస్తున్న వారికి యాజమాన్యపు హక్కులు కల్పించడం, ఈ రాష్ట్రంలో ఉన్న లక్షలాది దళిత, బలహీనవర్గాల కుటుంబాలకు తీవ్ర ద్రోహం చేయడమే. కాబట్టి ప్రభుత్వం చెబుతున్న అసైన్డ్ చట్ట సవరణ వల్ల ఆక్రమణదారులకే ఎక్కువ మేలు జరిగి, పేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తోంది. కాబట్టి ప్రభుత్వం ఈ సవరణలను ఉపసంహరించుకోవాలి.

# లక్షల కోట్ల రుణమాఫీ ఎవరికోసం?

మోదీ ప్రభుత్వ హయాంలో పెరుగుతున్న రుణాల మాఫీ, నోట్ల రద్దు, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వంటి నోటిఫికేషన్‌ల ద్వారా సామాన్యులు తమ సొంత డబ్బును ఉపయోగించుకోకుండా అడ్డుకుంటున్నారు, అయితే బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ వల్ల ప్రయోజనం చేకూరుతుంది. మార్చి 2023తో ముగిసిన సంవత్సరంలో బ్యాంకులు రూ. 2.09 లక్షల కోట్లకు పైగా (సుమారు యుఎస్ % 25.50 బిలియన్లు) మొండి బకాయిలను రద్దు చేశాయి, బ్యాంకింగ్ రంగం మొత్తం రుణాల రద్దును రూ. 10.57 లక్షల కోట్లకు (దాదాపు 129 బిలియన్లు) తీసుకుంది. ఐదు సంవత్సరాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచార హక్కు సమాధానంలో పేర్కొంది.స్థూల నిరర్థక ఆస్తులను (జిఎన్‌పిఎ) లేదా రుణగ్రహీతలు డిఫాల్ట్ చేసిన రుణాలను - మార్చి 2023లో అడ్వాన్సులలో 3.9 శాతానికి 10 సంవత్సరాల కనిష్ట స్థాయికి తగ్గించడానికి బ్యాంకులకు ఈ భారీ రుణాల రద్దు సహాయం అందించింది. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు రూ. నుండి పడిపోయాయి. %ఫీ%2018లో రూ. 10.21 లక్షల కోట్లు మార్చి 2023 నాటికి రూ. 5.55 లక్షల కోట్లకు, ప్రధానంగా బ్యాంకుల రుణమాఫీ కారణంగా. రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, 2012-13 నుండి బ్యాంకులు రూ. 15,31,453 కోట్లు రద్దు చేశాయి. అయితే, గమనించాల్సిన విషయం ఏమిటంటే, బ్యాంకులు రద్దు చేసిన రుణాలు తిరిగి పొందని రుణాలుగా బ్యాంకు పుస్తకాలలో ఉంటాయి. గత మూడేళ్లలో రూ. 586,891 కోట్ల రుణాలు రద్దు చేయడం ద్వారా బ్యాంకులు కేవలం రూ. 109,186 కోట్లు మాత్రమే రికవరీ చేశాయని, మూడేళ్ల కాలంలో అవి 18.60 శాతం మాత్రమే రికవరీ చేయగలిగాయని సెంట్రల్ బ్యాంక్ ఆర్టీఐ ప్రత్యుత్తరం పేర్కొంది. మొత్తం డిఫాల్ట్ రుణాలు (రైట్-ఆఫ్‌లతో సహా, మూడు సంవత్సరాలలో రైట్-ఆఫ్‌ల నుండి రికవరీ చేసిన రుణాలు మినహా) మొత్తం రూ. 10.32 లక్షల కోట్లు, ఎన్వలప్ లెక్కింపు ప్రకారం. రైట్-ఆఫ్‌లతో సహా, బ్యాంకులు నివేదించిన 3.9 శాతం నుండి మొత్తం ఎన్‌పిఎ నిష్పత్తి 7.47 శాతంగా ఉండేది. ఆర్‌బిఐ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి ఆర్‌టిఐ ఇచ్చిన సమాధానం ప్రకారం, మార్చి 2023 తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రూ. 209,144 కోట్లకు పెరిగాయని, మార్చి 2022 లో రూ. 174,966 కోట్లు, మార్చి 2021లో రూ. 202,781 కోట్లు. అయినప్పటికీ, బ్యాంకు రద్దు చేసిన రుణాలు నుండి అసహ్యమైన రికవరీలను నివేదించాయి - అవి 2021లో రూ. 30,104 కోట్లు, 2022లో రూ. 33,534 కోట్లు మరియు 2023లో రూ. 45,548 కోట్లు మాత్రమే రికవరీ చేయగలవు. బ్యాంకు రుణాన్ని రద్దు చేసినప్పుడు, అది బ్యాంకు ఆస్తి పుస్తకం నుండి బయటకు వెళ్లిపోతుంది. రుణగ్రహీత రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయిన తర్వాత రికవరీకి చాలా తక్కువ అవకాశం ఉన్న తర్వాత బ్యాంకు రుణాన్ని రద్దు చేస్తుంది. రుణదాత డిఫాల్ట్ చేసిన రుణాన్ని లేదా ఎన్పీఏని ఆస్తుల వైపు నుంచి తరలించి, ఆ మొత్తాన్ని నష్టమని నివేదిస్తారు. రైట్-ఆఫ్ తర్వాత, బ్యాంకులు వివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగి పొందేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించాలి. వారు కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలి. లాభం నుండి రాసిపెట్టిన మొత్తాన్ని తగ్గించడం వల్ల పన్ను బాధ్యత కూడా తగ్గుతుంది అని బ్యాంకింగ్ విశ్లేషకులు అంటున్నారు. అయితే, గమనించాల్సిన విషయం ఏమిటంటే, బ్యాంకులు రద్దు చేసిన రుణాలు తిరిగి పొందని రుణాలుగా బ్యాంకు పుస్తకాలలో ఉంటాయి. గత మూడేళ్లలో రూ. 586,891 కోట్ల రుణాలు రద్దు చేయడం ద్వారా బ్యాంకులు కేవలం రూ. 109,186 కోట్లు మాత్రమే రికవరీ చేశాయని, మూడేళ్ల కాలంలో అవి 18.60 శాతం మాత్రమే రికవరీ చేయగలిగాయని సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. మొత్తం డిఫాల్ట్ రుణాలు (రైట్-ఆఫ్‌లతో సహా, మూడు సంవత్సరాలలో రైట్-ఆఫ్‌ల నుండి రికవరీ చేసిన రుణాలు మినహా) మొత్తం రూ. 10.32 లక్షల కోట్లు, ఎన్వలప్ లెక్కింపు ప్రకారం. రైట్-ఆఫ్‌లతో సహా, బ్యాంకులు నివేదించిన 3.9 శాతం నుండి మొత్తం ఎన్‌పిఎ నిష్పత్తి 7.47 శాతంగా ఉండేది.

**అసహ్యమైన రికవరీలు**

బ్యాంకులు తమ పుస్తకాలలో ఎన్‌పిఎలను తగ్గించడానికి రుణాలను రద్దు చేస్తాయి, అయినప్పటికీ, వారు వ్రాసిన రుణాల నుండి అసహ్యమైన రికవరీలను నివేదించినట్లు గమనించడం ముఖ్యం. 2021లో రూ.30,104 కోట్లు,2022లో రూ.33,534 కోట్లు, 2023లో రూ.45,548 కోట్లు మాత్రమే రికవరీ చేయగలిగారని వార్తాపత్రిక పేర్కొంది."రైట్-ఆఫ్ తర్వాత, బ్యాంకులు వివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగి పొందేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించాలి. వారు కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలి. రాబడి మొత్తం లాభం నుండి తగ్గించబడినందున పన్ను బాధ్యత కూడా తగ్గుతుంది. అసలు మొత్తం లేదా వడ్డీని తిరిగి చెల్లించడం 90 రోజుల వ్యవధిలో మిగిలిపోయినప్పుడు రుణం ఎన్పీఏగా వర్గీకరించబడుతుంది. తప్పిపోయిన రుణగ్రహీతలపై విచారణను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహించిన తర్వాత, ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ రుణాల రికవరీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రభుత్వ రంగ బ్యాంకులను రైట్-ఆఫ్ రుణాలపై దృష్టి పెట్టాలని ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం ? 2 లక్షల కోట్లను రికవరీ చేయడానికి ప్రయత్నించాలని కోరింది. మొండి బకాయిలను మాఫీ చేసినందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నుంచి నిరంతరం విమర్శలను ఎదుర్కొంటోంది. ఏప్రిల్ 2014 మరియు మార్చి 2018 మధ్య రూ. 3.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ అయినట్లు ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. 2014 వరకు 10 సంవత్సరాలలో మొత్తం 21 ప్రభుత్వ రంగ బ్యాంకులు రద్దు చేసిన రుణాలలో ఇది 166 శాతం.

**రుణ మాఫీ అంటే ఏమిటి?**

రుణాల రద్దు అనేది బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లను శుభ్రం చేయడానికి ఉపయోగించే సాధనం. ఇది చెడ్డ రుణాలు లేదా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ విషయంలో వర్తించబడుతుంది. కనీసం మూడు వరుస త్రైమాసికాల్లో తిరిగి చెల్లింపు డిఫాల్ట్‌ల ఖాతాలో రుణం చెడ్డదైతే, ఎక్స్‌పోజర్ (రుణం) రద్దు చేయబడుతుంది. ఏదైనా రుణాన్ని అందించడం కోసం బ్యాంకులు నిలిపి ఉంచిన డబ్బును రుణ మాఫీ రద్దు చేస్తుంది. రుణం కోసం కేటాయింపు అనేది బ్యాంకులు కేటాయించిన రుణ మొత్తంలో కొంత శాతాన్ని సూచిస్తుంది. వ్యాపార రంగం మరియు రుణగ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని బట్టి భారతీయ బ్యాంకుల్లో రుణాల కోసం ప్రామాణికమైన ప్రొవిజనింగ్ రేటు 5-20 శాతం వరకు ఉంటుంది. NPA విషయంలో, బాసెల్-III నిబంధనలకు అనుగుణంగా 100 శాతం ప్రొవిజనింగ్ అవసరం. ఈ ఏడాది ప్రారంభంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు రిఫర్ చేసిన 12 పెద్ద దివాలా కేసుల్లో, సెక్యూర్డ్ ఎక్స్‌పోజర్‌కు వ్యతిరేకంగా 50 శాతం మరియు అన్‌సెక్యూర్డ్ ఎక్స్‌పోజర్‌కు 100 శాతం కేటాయింపులను పక్కన పెట్టాలని ఆర్‌బిఐ బ్యాంకులను కోరింది.

**రైట్-ఆఫ్ బ్యాంకులకు ఎలా సహాయపడుతుంది**

ఒక బ్యాంకు కొంత రుణగ్రహీతకు రూ. 1 కోటి రుణాన్ని అందజేసిందనుకుందాం దానికి 10 శాతం కేటాయింపు అవసరం. కాబట్టి, రుణగ్రహీత తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యే వరకు వేచి ఉండకుండా బ్యాంక్ మరో రూ.10 లక్షలు కేటాయించింది. రుణగ్రహీత పెద్దగా డిఫాల్ట్ చేస్తే, రూ. 50 లక్షలు, డిఫాల్ట్ సంవత్సరంలో బ్యాలెన్స్ షీట్‌లో ఖర్చుగా పేర్కొంటూ బ్యాంక్ అదనంగా రూ. 40 లక్షలను రాయవచ్చు. కానీ రుణం మాఫీ అయినందున, ప్రొవిజనింగ్ కోసం మొదట కేటాయించిన రూ. 10 లక్షలను కూడా ఉచితంగా ఇస్తుంది. ఆ డబ్బు ఇప్పుడు వ్యాపారం కోసం బ్యాంకుకు అందుబాటులో ఉంది. చెడ్డ రుణాలను మాఫీ చేయడం వల్ల అదనపు ప్రయోజనం ఉంటుంది. లోన్ రైట్ ఆఫ్ అనేది చట్టపరమైన మార్గాల ద్వారా రుణగ్రహీత నుండి బ్యాంకు రికవరీ హక్కును తీసివేయదు. మొండి బకాయిలను రద్దు చేసిన తర్వాత, వాటిపై చేసిన ఏదైనా రికవరీ రికవరీ సంవత్సరంలో బ్యాంకుకు లాభంగా పరిగణించబడుతుంది. దీంతో బ్యాంకు బ్యాలెన్స్ షీట్ రోజీగా కనిపిస్తోంది.రుణమాఫీ చేసిన డిఫాల్టర్ల జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని విపక్షాలు గగ్గోలు పెడుతున్న కేంద్రం ఖాతరు చేయడం లేదు. డిఫాల్టర్ల విషయంలో గోప్యత పాటిస్తున్నారు.ఈ గోప్యత ఎందుకు? ప్రభుత్వం ఎవరిని రక్షించడానికి ప్రయత్నిస్తోంది? ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎగవేతదారుల పూర్తి జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, కొద్ది మంది సంపన్న వర్గాల రుణాలు మాఫీ చేయబడ్డాయి. ఇది పెద్ద కుంభకోణం కాదా?" అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు నివేదికలు ఇచ్చినా, తమ రుణమాఫీ చేయాలన్న రైతుల విజ్ఞప్తిని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. 'దేశంలో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో, రైతుల రుణాలను మాఫీ చేయాలని అడుగుతున్న తరుణంలో, భారత ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా పట్టించుకోకపోవడం లేదు.

**డా . యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# చర్చకు అడ్డంకులొద్దు...

నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు... అన్నట్టు కేంద్ర ప్రభుత్వ తీరు ఉంది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరిగేలా చూడాల్సిన కేంద్రప్రభుత్వమే సమావేశాలకు అడ్డంపడటం ఆందోళనకరం. మోడీ ప్రభుత్వం రెండోసారి ఎన్నికైన 2019 నుంచి పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిష్టంభన ఓ సాధారణ అంశంగా మారిపోయింది. ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలను తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ప్రయత్నించే ప్రతిపక్షాలను నిలువరించేందుకు అధికారపక్షం ఎత్తులు.. జిత్తులు సాధారణమయ్యాయి. 2021 వర్షాకాల సమావేశాల్లో పెగాసస్ స్పైవేర్‌పై చర్చకు మొండిగా తిరస్కరించి పార్లమెంటు ప్రతిష్టంభనకు కారణమైంది. ఈ ఏడాది మార్చిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా అదానీ కుంభకోణాలకు సంబంధించి ఇచ్చిన హిండెన్‌బర్గ్ నివేదికపై చర్చ విషయంలోనూ ఇదే పరిస్థితి. దేశ సంపద కార్పొరేట్ దిగ్గజానికి కట్టబెట్టిన క్రోనీ క్యాపిటలిజంపై దేశవ్యాప్తంగా చర్చ జరిగినా పార్లమెంట్‌లో ప్రధాని సమాధానం చెప్పలేదు.

తాజాగా మణిపూర్ మంటల్లో దేశం పరువు మంటగలుస్తున్నా ప్రధాని మొసలి కన్నీరు కార్చడానికి 79 రోజులు పట్టింది. మే 3న అల్లర్లు చెలరేగిన కొద్ది సేపటికే కాంగ్‌పోక్పి గ్రామంలో ఇద్దరు కుకీ గిరిజన మహిళలను వివస్త్రలను చేశారు. వారిలో ఒకరు కార్గిల్ యుద్ధ వీరుడి భార్య. రెండున్నర నెలల తరువాత వెలుగుచూసిన ఈ వీడియోతో దేశం నివ్వెరపోయింది. నిరసనలతో హోరెత్తింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకుని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పని తాము చేయకపోతే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించిన తరువాత ప్రధాని పార్లమెంట్ బయట స్పందించారు. మణిపూర్ మత విద్వేష హింసాకాండపై తాజాగా వెలుగుచూస్తున్న కథనాలు మరింత హృదయవిదారకంగా ఉన్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడి భార్యను ఇంటిలో బంధించి సజీవ దహనం చేసిన కాషాయ గూండాల కర్కశాన్ని చెప్పడానికి మాటలు చాలవు.

విద్వేషాలను విత్తడం, విభజించడం, పండించడం, అధికారాన్ని కాపాడుకోవడమే కాకుండా కార్పొరేట్ గుత్తాధిపత్యంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం అన్న మోడీ - అమిత్ షా, సంఘ్ పరివార్ వ్యూహంలో భాగంగానే ఈ మారణకాండ సాగింది. ఫ్రాన్స్, అమెరికా తదితర దేశాల పర్యటనల్లో ఈ అంశంపై నిరసనలు చెలరేగినా మోడీ నోట మాట పెగలలేదు. అన్నదమ్ముల్లా కలసిమెలసి బతికిన కుకీలు, మెయితీలు బద్ధ శత్రువులయ్యారు. మెయితీ మహిళలుసైతం కుకీ యువతులను కాషాయ గూండాలకు అప్పగించారని వస్తున్న కథనాలు వారి మెదళ్లలో సంఘ్ వాట్సాప్ అబద్ధాల ఫ్యాక్టరీ రగిల్చిన విద్వేషాన్ని చాటిచెబుతున్నాయి. కుకీల హింసాకాండను నియంత్రించకపోగా, పెంచి పోషించిన సిఎం బీరేన్‌సింగ్‌ను కొనసాగించి మోడీ సర్కారు ఏమి సందేశం ఇస్తోంది? చదువు, ఉపాధి వెతుక్కుంటూ లోయలకు వెళ్లిన కుకీలను అటవీ ప్రాంతానికి తరిమికొట్టారు. వ్యాపారం, పనుల కోసం అటవీ ప్రాంతాల్లో నివాసముంటున్న మెయితీలు పారిపోయారు. కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో జరుగుతున్న ఈ మారణహోమం దేశ ప్రజలందరినీ కలచివేస్తోంది. అందుకే మూలమూలనా నిరసన కార్యక్రమాలు వెల్లువలా సాగుతున్నాయి.

మణిపూర్ దురాగతాలపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా అడ్డుకునేందుకు మోడీ సర్కారు నానా ఎత్తులు వేస్తోంది. పార్లమెంట్‌లో ఇతర కార్యక్రమాలన్నింటినీ నిలిపివేసి రూల్ 267 కింద మణిపూర్ మారణహోమంపై పూర్తిస్థాయిలో చర్చించాలని, పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకు భిన్నంగా రూల్ 176 కింద రెండు లేదా రెండున్నర గంటల్లో చర్చ ముగించి, డబుల్ ఇంజిన్ సర్కార్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రం యత్నించడం దుర్మార్గం. దేశ అత్యున్నత చట్టసభలో ఇంతటి కీలకమైన అంశంపై చర్చను నిరోధించడం, దాటవేయడం ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనం. ప్రతిపక్షాలు సమన్వయంతో పార్లమెంటులో సాగిస్తున్న ఐక్య ప్రతిఘటన మరింత శక్తివంతంగా ముందుకెళ్లాలి. మోడీ సర్కారు మెడలు వంచి, మణిపూర్‌పై చర్చ జరపాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి.

## జయహో బీసీ సభకు పర్చూరు నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్ళిన టిడిపి శ్రేణులు



పర్చూరు, జూలై 27,ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, ఒంగోలులో జరిగే జయహో బీసీ సదస్సు కు, పర్చూరు నియోజకవర్గం నుండి టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలు వెళ్లారు. నియోజక వర్గ పరిధిలోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, చినగంజాం, యద్దనపూడి, కారంచేడు తదితర ఆయా మండలాల తెలు గుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వాహనాలతో, భారీ ర్యాలీగా ఒంగోలు తరలి వెళ్లారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద



సున్నిపెంట ప్రజాపాలన ప్రతినిధి: ఎగువ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతోంది. జూరాల ప్రాజెక్ట్ నుంచి 52,856 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 117 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది..జలాశయం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటల సమయానికి 816.20 అడుగులు, నీటి నిల్వ సామర్థ్యం 38.1234 టీఎంసీలుగా నమోదైంది..

## చిట్వేలి ప్రభుత్వ పాఠశాలలో ఎన్సిసి విద్యార్థులుచే అబ్దుల్ కలాం కు ఘన నివాళులు



అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ట్రూప్ విద్యార్థు లు ట్రూఫ్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లు అర్పించారు ఈసందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్,ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ ఉపాధ్యాయులు ఎన్సిసి విద్యార్థులతో కలిసి మొదటగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం యొక్క జీవితాన్ని ఆదర్శం చేసుకొని విద్యార్థులు కలాం నుండి క్రమశిక్షణ పట్టుదల కష్టపడే గుణం అంకిత భావం వంటి లక్షణాలను అలవాటు చేసుకోవాలన్నారు అబ్దుల్ కలాం కు ఉన్నటువంటి లక్షణాలలో ఏఒక్క పది శాతం మనకు ఉన్న జీవితంలో ఎంతో ఉన్నత లక్ష్యాలతో ఎదగగలమన్నారు ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు చంద్రయ్య,దుర్గరాజు, వెంకటసుబ్బయ్య,సుభాష్ చంద్రబోస్ లు వక్తలుగా వ్యవహరించి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని అన్నారు. ఈకార్యక్రమంలో కిరణ్ కుమార్ రాజు, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జైలు నుండి రిలీజ్ అయిన సిపిఐ యం-యల్ రెవెల్యూషనరి ఇన్షియేటివ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సదానందం



ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ యం-యల్ రెవెల్యూషనరి ఇన్షియేటివ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సదానందం ను అరగంట క్రితం నబేదారి పోలీసులు వదిలి పెట్టారు. 2021 UAPA కేసు విచారణ కోసం ఎప్పుడు పిలిచినా హాజరు అవుతానని సదానందం దగ్గర అఫిడవిట్ తీసుకున్న తర్వాత వదిలి పెట్టారు. RI పార్టీ కేంద్ర కమిటీ సెక్రటరీ ప్రదీప్ సింఘా థాకూరు గారు కోల్కతా నుంచి హనుమకొండ ACP గార్కి ఫోన్ చేసి పార్టీ రాజకీయాలు వివరించటం, సిపిఐ (యం-యల్) కార్యదర్శి రంగారావు గారు ఫోన్ చేసి ధృవీకరించటం, OPDR తెలంగాణ కమిటీ అధ్యక్షులు న్యాయవాది లక్ష్మీదేవి , సదానందం జీవిత సహచరి జమున గారితో కలిసి హనుమకొండ వెళ్లి సదానందం యొక్క 25 ఏళ్ల రాజకీయ కార్యకలాపాల సాహిత్యాన్ని ఎసిపి కి అందించటం- వీటన్నింటి వలన సదానందం కు ఎలాంటి underground activitiesతో సంబంధం లేదని ఎసిపి భావించి అఫిడవిట్ తీసుకుని విడిచి పెట్టారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ...... సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అదిరోహించిన మహోన్నత శక్తిగా అబ్దుల్ కలాం ఎదిగారని డా.చదలవాడ అరవింద బాబు కొనియాడారు. భారతదేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తిగా అబ్దుల్ కలాం చరిత్ర సృష్టించారన్నారు. ఒక పేద కుటుంబంలో పుట్టి ... కృషి,పట్టుదలతో దేశం గర్వించే స్థాయికి అబ్దుల్ కలామ్ ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్ జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి...దేశంలోనే అత్యున్నత శాస్త్రవేత్తగా ఎదిగిన అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్పేస్ టెక్నాలజీలో కానీ,అణుబాంబు టెక్నాలజీలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మంచి మనిషి కలామ్ అని కొనియాడరు. పదవీ విరమణ చేసిన తరువాత కూడా అబ్దుల్ కలామ్ సేవలు దేశానికి అవసరమని గుర్తించి రాష్ట్రపతిని చేయడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. భారతదేశంలో ఎంత మంది రాష్ట్రపతులు వచ్చినా అబ్దుల్ కలామ్ లాంటి రాష్ట్రపతి ఇప్పటివరకూ రాలేదని...భవిష్యత్తులో రారని డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీరావలి,మదినా రసూల్,రఫీ,బచ్చే మస్తాన్,ఖాసీం పీరా,సుభాని,జాని,మౌలాలి,జాన్ సైదా,యూనిస్ బుజ్జి,పంగులూరు ఆంజనేయ చౌదరి,సీతారామయ్య,చింతిరాల బాలు,సునీల్ రాజు,కడియం కోటి సుబ్బారావు,తాళ్లూరు సత్యనారాయణ,గాడిపర్తి పాపారావు పాల్గొన్నారు.

## మొన్న కావూరివారిపాలెం.. నిన్న తోటవారిపాలెం.. నేడు వాడరేవు... రాష్ట్రంలోనే ఫస్ట్ : వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్

**జగనన్న సురక్ష కార్యక్రమంలో చీరాలకు మండలానికి వరుసగా రాష్ట్ర స్థాయి రికార్డుల పరంపర స్వర్ణాక్షరాలతో లిఖించేలా జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయవంతం**




చీరాల, జూలై 27, ప్రజాపాలన : మొన్న కావూరి వారి పాలెం., నిన్న తోట వారి పాలెం.., నేడు వాడరేవు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి, జగనన్న సురక్ష కార్యక్రమం లో చీరాల మండలానికి వరుసగా రాష్ట్ర స్థాయి రికార్డులు సాధించి, స్వర్ణాక్షరాలతో లిఖించేలా, చీరాల నియోజకవర్గ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం,దిగ్విజయవంతమవడం ఆనందంగా ఉందని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. చీరాలమండలం వాడ రేవు-1,వాడరేవు-2 సచివాలయాల పరిధిలో,వైఎస్సార్ సిపి చీరాల ఇంచార్జ్ కరణం. వెంకటే ష్ ఆధ్వర్యంలో, జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో, గౌరవ అతిధిగా ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొని, ఇంచార్జ్ వెంకటేష్ అధ్య క్షతన జరిగిన సభ లో, వెంకటేష్ తో కలిసి, ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ లను, జాప్యం లేకుండా అందజేయడం, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే, ప్రతి సంక్షేమ పథ కాన్ని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్న లక్ష్యంతో, జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన అత్యంత ప్రాధాన్యత కలిగిన, 11 సర్వీసు లకు సంబంధించి, టీమ్-1వాడ రేవు-2సచివాలయము నందు, తహసిల్దార్ జి.ప్రభాకర రావు, ఈఓఆర్డి బి.మురళి బాపూజీ ల ఆధ్వర్యంలో, 3626 సర్వీసులు, టీమ్ -2 కి వాడరేవు -1సచివాలయం నందు, మండల పరిషత్ అబివృద్ధి అధికారి కె. నేతాజీ, డిప్యూటీ తహసిల్దార్ పి.సురేష్ ల ఆధ్వర్యంలో, ప్రజలకు 10891,మొత్తం 14517 సర్వీసులు అంద చేసి, రాష్ట్ర స్థాయిలో, చీరాల మండలంలోని, వాడరేవు గ్రామ సచివాలయం ప్రథమ స్థానంలో ఉండటం అధికారుల సమిష్టి కృషికి నిదర్శన మన్నారు. ఈ మేరకు, మండల స్థాయి అధికారులు, వాడరేవు పంచాయతీ కార్య దర్శిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి, ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు అవసరమైన సర్వీసులు అందించి, పథకము యొక్క లక్ష్యాన్ని, విజయ వంతం చేసినం దుకు, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైసిపి ఇంచార్జి కరణంవెంకటేష్ లతో పాటు, ఉన్నతాధికారులు, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపిడిఓ నేతా జీ, మండల అధికారులను అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండ లి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి, హౌసింగ్ ఏ.ఈ. శ్రీనివాసులు, మాజీసర్పంచ్ ఎరిపిల్లి రమణ, గడ్డం శ్రీను, అక్కల శ్రీనివా స రెడ్డి, మచ్చా సువార్త, పిక్కి నారాయణ, ప్రేమ్‌చంద్, రామిరెడ్డి, జోగి బ్రహ్మానందరెడ్డి, రాజాబాబు, కోటి వెంకట్రావు, చావలి వాసు, నాదెం డ్ల కోటేశ్వరరావు, గుం టూరు వెంకట సుబ్బారావు, బుర్ల మురళి, పృథ్వీ ధనుం జయ, ఆసోది అంకాళ రెడ్డి, బక్కా చిన అద్దంకి రెడ్డి, గవిని నారాయణ, దేవేంద్ర, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండ ల కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలు బిసి జయహో బీసీ సభకు చీరాల నుండి భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



చీరాల, జూలై 27, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,యువగళం రూపకర్త"నారా లోకేష్ బాబు" ఒంగోలు లో నిర్వహిస్తున్న, జయహో బీసీ - ఆత్మీయ సమావేశానికి, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం. కొండయ్య ఆధ్వర్యంలో, భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు ఒంగోలు సభకు తరలి వెళ్లారు. ఒంగోలు - ఏ1 ఫంక్షన్ హాల్ ఎదురు, యువగళం కొరకు ఏర్పాటు చేసిన క్యాంప్ కార్యా లయంలో, జరుగునున్న ఈ సభలో బీసీల సమస్యల పరిష్కారం, బీసీల భవిష్యత్తుపై తెలుగుదేశం చేపట్టనున్న చర్యలను వివరిస్తారు. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనాలలో ఒంగోలు తరలి వెళ్లారు.

## జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వెల్లంపల్లి'చేతుల మీదుగా'విదేశీ విద్యా దీవెన చెక్కు అందజేత



తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్య దీవెన నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. వై యస్ జగన్ మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా, కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు 6 కోట్ల 34 లక్షల 35 వేల 5 వందల 54 రూపాయల చెక్కును అందజేశారు.

## ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం రైతులకు వరం: కొండిశెట్టి వెంకట రమణయ్య



పామూరు :ప్రజాపాలన ప్రతినిధి: కనిగిరి నియోజకవర్గం పామూరు, పీసీ పల్లి, గ్రామాలలో బుధవారం కోరమాండల్ వారు ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య పాల్గొని మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన ద్వారా రైతులు పంట నష్టపరిహారం పొందుతున్నారని, 2750 రూపాయల యూరియాని సబ్సిడీపై 250 రూపాయలకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని కొండిశెట్టి తెలిపారు. నేటి నుండి మండలాల్లోని రైతు సమృద్ధి కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం వలన రైతులు పొందుతున్న అనేక రాయితీలు, పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి సబ్సిడీ ద్వారా రైతులు పొందుతున్నారని, కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం 75% కు పెంచిందని ,దేశానికి రైతే ఆధారంగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని కొండిశెట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాజం చిన్న సుబ్బయ్య, కోరమాండాల్ ప్రతినిధులు పి వీరాంజనేయులు, అమీర్, వ్యవసాయ అధికారి వెంకటస్వామి, ఎరువుల డీలర్ బైసాని శ్రీను రైతులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులైన దేవుని సేవకుల సమావేశం




నెల్లూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: వెంకటేశ్వరపురం సీయోను క్రైస్తవ ప్రార్థన మందిరంలో బి.గిడియన్ గారి ఆధ్వర్యంలో ప్రార్థన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో క్రీస్తు రత్న పాస్టర్ జోసెఫ్ మూర్తి గారు ఉపదేశం చేస్తూ దేవుని సేవకులమైన మనం ఏమై ఉన్నాము? మనం ఎందుకు పిలవబడ్డాం? సేవకులుగా మనం ఏమి చేయాలి? అనే అంశాల మీద బోధిస్తూ సేవకులకు హెచ్చరికలను హెచ్చరించడం జరిగింది. అనంతరం దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి విజయనగరం జిల్లా అధ్యక్షులు ఎన్. జేసుదాస్ మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన మారణకాండం, ఆ ప్రాంతాల్లో జరుగుతున్న క్రైస్తవులపై దాడులు విషయంలో నిరసనలు తెలియజేస్తూ మణిపూర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు భారతదేశ ప్రభుత్వం రక్షణ కల్పించే విధానంలో చర్యలు చేపట్టాలని, ఇలాంటి భయంకరమైన పరిస్థితులు మరి ఏ రాష్ట్రంలో పునరావత్వం కాకుండా కేంద్ర ప్రభుత్వం ముందు జాగ్రత్తలు చేపట్టాలని, ఇటువంటి దారుణానికి పాటు పాటుపడుతున్న వారందరినీ కూడా శిక్షించాలని, అందు కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న విన్న ప్రతిభావంతులైన దేవుని సేవకులు అందరము ఇటువంటి విషాదకరమైన విషయాలు మళ్లీ ఎప్పుడు జరగకుండా చేయాలనే ప్రభుత్వాలకు తెలియజేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కమిటీ సభ్యులు బి.జె రాజు, పిల్లల గౌరి నాయుడు కానూరు శంకర్రావు పాల్గొన్నారు.

## చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తాతినేని పద్మావ తికి శుభాకాంక్షలు తెలిపిన మొండితోక జగన్ మోహ న్ రావు



విజయవాడ జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి నగర శివారు తాడిగడప లోని అన్నే వారి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చై ర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని కేడీసీసీబీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తాతినేని పద్మావతికి పాలక మండలి డైరెక్టర్లకు అభి నందనలు తెలిపి పుష్పగుచ్చం అందజేశారుఅనంత రం ఉమ్మడి కృష్ణా జిల్లా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన శాసనసభ్యులు, మంత్రులతో కలిసి కేడీసీసీబీ చైర్మన్ తాతినేని పద్మావతిని శాలువాతో సత్కరించారు.

## వరుణ్ టీంలోకి ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: కోస్తాంధ్ర ప్రజలకు అత్యున్నత శ్రేణి హృద్రోగ వైద్య సేవలందిస్తున్న వరుణ్ కార్డియాక్ సైన్సెస్ టీంకు ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ జత కలిశారు. ఈ దిగ్గజ వైద్య నిపుణుడి చేరికతో 'వరుణ్'లో న్యూరో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వరుణ్ కార్డియాక్ సైన్సెస్ విస్తృతమై వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ గా రూపాంతరం చెందింది. ఈ వివరాలను తెలియజేసేందుకు బెంజ్ సర్కిల్ ట్రెండ్ సెట్ మాల్ సమీపంలోని వరుణ్ కార్డియాక్ సైన్సెస్ లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చైర్మన్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన డాక్టర్ పువ్వాడ రామకృష్ణను తమ టీంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం డాక్టర్ పువ్వాడ రామకృష్ణ మాట్లాడుతూ వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ ద్వారా మరింత అధునాతన న్యూరో వైద్య చికిత్సను ప్రజలకు అందజేస్తానని అన్నారు. న్యూరో సర్జరీ సేవలతో పాటు, హెడ్ ఇంజురీలు, మెదడు, వెన్నెముక సమస్యలు, చిన్నపిల్లలు, నవజాత శిశువుల్లో నాడీ సంబంధ వ్యాధులకు సమగ్ర చికిత్సలను అందిస్తామని తెలిపారు. అన్ని రకాల న్యూరో సమస్యలకూ హెల్ప్ లైన్ నంబర్లు 9848122144, 9493661879లలో సంప్రదించవచ్చునన్నారు.

## పి.ఎం.కిసాన్ సమృద్ధి కేంద్రాలతో రైతాంగానికి బహుళ ప్రయోజనాలు: బిజెపి నేత రాజశేఖర్



నూజివీడు, జూలై 27, ప్రజాపాలన, ప్రతినిధి: ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల వలన రైతాంగానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్ అన్నారు. గురువారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా దేశ వ్యాప్తంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించగా ఆ కార్యక్రమాన్ని నూజివీడులో దృశ్య మాధ్యమాల ద్వారా ఆయా కేంద్రాల వద్ద రైతులు, బిజెపి శ్రేణులు పాల్గొని వీక్షించారు. నూజివీడు గ్రోమోర్ ఫర్టిలైజర్ విక్రయ శాలలో ఏర్పాటు చేసిన కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్లిపూడి రాజశేఖర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ అనుకూల, అననుకూల పరిస్థితులకు తగ్గట్లుగా వ్యవసాయంలో చేపట్టాల్సిన పద్ధతులు, మెలకువలను కిసాన్ సమృద్ధి కేంద్రం ద్వారా రైతులకు తెలియచేస్తారని వివరించారు. భూసార పరీక్షలు, ఎరువుల వినియోగం, పంటల మార్పిడి తదితరుల వాటిలో రైతులకు అవగాహన కల్పించటంతో పాటు వ్యవసాయ పనిముట్లు, అధునాతన యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచుతారని తెలిపారు.రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజశేఖర్ కోరారు. నూజివీడులో ఎంపిక చేసిన వివిధ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాదికారి మాటూరి రవికాంత్, నూజివీడు అసెంబ్లీ కన్వీనర్ మాగంటి వాసు, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు షేక్ అలీషా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మురళీమోహనరావు, కార్యదర్శి వరాధి బాలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ తేజశ్వి జల్లేపల్లికి గోల్డ్ మెడల్

**డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీచే ప్రదానం**
**ఆధునిక వైద్యాన్ని ప్రజలందరికీ చేరువ చేయడమే లక్ష్యమన్న డాక్టర్ తేజశ్వి**




గుంటూరు,ప్రజా పాలన ప్రతినిధి : నగరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ గా సేవలందిస్తున్న డాక్టర్ తేజశ్వి జల్లేపల్లికి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ లభించింది. డీఎం కార్డియాలజీ కోర్సులో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచినందుకు గాను డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వారు ఈ స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ తేజశ్వి స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. తేజశ్వి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు రామకోటేశ్వరరావు, విజయ, సోదరుడు రవితేజతో పాటు ఆమె భర్త, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ నిశాంత్ సంతోషం వ్యక్తం చేశారు. తేజశ్వి స్వర్ణ పతకం సాధించడం తమకు గర్వకారణమని వారు హర్షం వెలిబుచ్చారు. ఇంటర్వెన్షల్ కార్డియాలజిస్ట్ గా ప్రభావంతమైన సేవలందిస్తూ, యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ తేజశ్వికి పలువురు వైద్య ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించడంతో తన బాధ్యత మరింత పెరిగినట్లయిందని, అత్యాధునిక కార్డియాక్ వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే తన లక్ష్యమని డాక్టర్ తేజశ్వి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దేశ ఖ్యాతిని ఇనుమడింప జేసిన అబ్దుల్ కలాం

**రైతు విభాగం జోనల్ ఇంఛార్జి కడవకొల్లు నరసింహారావు**



అవనిగడ్డ జులై 27 ప్రజాపాలన : మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం తన ప్రతిభా పాటవాలు ద్వారా భారత దేశం ఖ్యాతిని నలు దిశలా వ్యాపింప జేశారని కృష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంఛార్జి కడవకొల్లు నరసింహారావు పేర్కొన్నారు. అవనిగడ్డ వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద గురువారం ఏ.పీ.జే అబ్దుల్ కలాం గారి 8వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడవకొల్లు మాట్లాడుతూ తుది శ్వాస వరకు భరతమాత సేవలో తరించి,దేశ ఉజ్వల భవిత కోసం తపించిన మహా తపస్వి అబ్దుల్ కలాం అన్నారు. భారతావనికి విశిష్ట సేవలు అందించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి,మిస్సైల్ మ్యాన్,మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ కొక్కులిగడ్డ వీర వెంకటేశ్వరరావు,ఎంపీపీ తుంగల సుమతీ దేవి,జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా,సచివాలయ నాగాయలంక మండల కన్వీనర్ మద్ది చిన్నా, శ్రీ లంకమ్మ అమ్మవారి గుడి చైర్మన్ అన్నపరెడ్డి రాందాస్,ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ,వైఎస్ఆర్సిపి నాయకులు గార్లపాటి గోపి,షేక్ ఖాదర్ వలీతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ జూలై 27 ప్రజాపాలన :రైతాంగానికి నష్టం జరిగిందని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో పరిశీలన చేసి రైతులకుజరిగిన నష్టం నిఅంచనాలువేసి,ఆ నష్టపరిహారంరైతులుకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉంటుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గత మూడు రోజులుగా అల్పపీడనం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఘంటసాల మండలంలోని పలు గ్రామాలలో ముంపు గురైన పంట పొలాలను ప్రజా ప్రతినిధులతో వైసిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతాంగాన్ని కి,ప్రజలకుని పలు నష్టాలు జరుగుతూనే ఉంటాయి కానీ ప్రతిపక్ష పార్టీ నాయకుడు చేస్తున్న,దుష్ట ప్రసారం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో దివిసీమ ప్రాంతానికి రైతాంగానే జరిగిన నష్టాన్ని మీరు కానీ మీ ప్రభుత్వం కానీ పరిహారం అందించిన సంఘటన ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు..ఏదో ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రజలను రైతులను మభ్యపెడతానికి దుష్ప్రచారాలు చేయటమే తప్ప,రైతులు గానీ,ప్రజలు నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. భారీ వర్షాలు కురిసిన రైతన్న నష్టం జరిగితే అది ప్రభుత్వం వైఫల్యం అని ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.రైతాంగానికి మేలు చేయాలి అనే సంకల్పంతో డెల్టానీకీకరణ పనుల్లో భాగంగా వందలాది కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తేఆనిధులను దారి మళ్లించి,రైతులకు నష్టాన్ని చేకూర్చింది నువ్వు కాదా అని మండలి బుద్ధ ప్రసాద్ పై మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,మాజీ మంత్రి దేవినేని ఉమా,మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ లు ప్రకృతి వైపరీత్యాలను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని రమేష్ బాబు తప్పు పట్టారు.రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,రైతుకు నష్టం కలిగిన ప్రతిసారి ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా వెల్లడించారు. భారీ వర్షాలకు గురైన పంట పొలాలను సంబంధిత అధికారులతో పరిశీలించి ఒక నివేదికను తీసుకుని ప్రభుత్వ ఉన్నత అధికారులకు తెలియజేసి జరిగిన నష్టాన్ని అదే విధంగా తన వంతు కృషి చేస్తానని రైతులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళి,ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, డ్రైనేజ్ శాఖ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు,చల్లపల్లి ఏఈ కె హరీష్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ప్రవీణ్ లతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వైసిపి విజయకేతనం ఎగరవేస్తుంది :ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్





నందిగామ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకరం క ళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన నియో జకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏ జెంట్ల సమావేశ కార్యక్రమంలో శాసనమండలి సభ్యు లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూ త్ ఏజెంట్లు ఓటర్ల లిస్టులను అవపోసన పట్టాల న్నా రుఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్ ఏజెంట్లు విధిగా పాల్గొని, బాధ్యతతో జాబితాను పరిశీలించాలి .ఆయా పోలింగ్ బూత్ పరిధిలో డబుల్ ఎంట్రీ ఓట్లు, డెత్ ఓట్లు, ఊరు వదిలి బయటకు వెళ్లిపోయిన ఓట్ల జాబితాను సిద్ధం చేసి.. బూత్ లెవెల్ ఆఫీసర్లకు తెలి యజేయాలని చూచించారు18 సంవత్సరాలు దాటి న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ఆయా పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ పోలింగ్ బూత్ ఏజెం ట్లు చర్యలు చేపట్టాలన్నారుతెలుగుదేశం పార్టీ స భ్యులు ఓటర్ల జాబితాలో కుయుక్తులకు పాల్పడే అ వకాశం ఉంది.. కాబట్టి వైసిపి పోలింగ్ బూత్ ఏజెం ట్లు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో జాగ్రత్తగా వ్యవ హరించాలన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి గెలుపు తథ్యమని ఆయన జోష్యం పలికారు

## భార్య ఫిర్యాదు భర్తకు రెండు సంవత్సరాలు జైలు

గోకవరం , జూలై 27 ప్రజా పాలన: గృహహింస ఎస్సీ ఎస్టీ కేసు లో రెండు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా దీనికి సంబంధించిన ఎస్ఐ శివ నాగబాబు కథనం ప్రకారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీ కా చెందిన అన్నిక రాజ్యలక్ష్మి భర్త సత్తి శివరామకృష్ణ ఆమె తన భర్త పై 2018 వ సంవత్సరంలో ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు పై గోకవరం ఎస్సై గృహహింస, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయగా అప్పటి డిఎస్పి హుస్సేన్ సత్తి నాటి శివరామకృష్ణ అరెస్టు చేసి తదుపరి ఎస్సీ ఎస్టీ కోర్టులో చార్జిషీట్ దాఖలా చేశారు. ఆ కేసు ఎస్సీ ఎస్టీ కోర్టులో వాయిప్రతివాదలు జరగగా ముద్దాయి సత్తి నటి శివరామకృష్ణ కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా ను జడ్జి ఎం. నాగేశ్వరరావు శిక్ష వేశారన్నారు .ఈ కేసును కోర్టు పిపి జి వెంకటరత్నం బాబు వాదించగా, సకాలంలో సాక్షులను కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ త్రిమూర్తులు . కానిస్టేబుల్ నజీర్ సుభాని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కేసును కోర్టులో డిఎస్పి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సాక్షాలను ప్రవేశపెట్టారన్నారు. కోర్ట్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను డిఎస్పీ .సిఐ. ఎస్ఐ అభినందించారు.

## సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం కృషి



నూజివీడు, జూలై 27, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నూజివీడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం శ్రీ కృష్ణ సాయి ఎంటర్ ప్రైజ్ వద్ద ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా వస్తువులు మరియు సేవలను పొందడంతో సామాన్యులకు ఎన్నో ప్రయోజనాలు అందుతాయని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 1,25,000 కిసాన్ సమృద్ధి కేంద్రాలను నేడు రాజస్థాన్ లో జాతికి అంకితం చేశారని అన్నారు. రైతులకు పిఎం కిసాన్ పథకం ద్వారా 14వ విడత 8 కోట్ల 50 లక్షలు రైతులకు 17500 కోట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. "స్పిక్" నానో యూరియా మరియు డిఏపి ద్రవ రూపంలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీ శ్రీకర్ లు తెలిపారు. లాభం ఎక్కువ ధర తక్కువ గా రైతన్నలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు, ఆర్ బి కే అగ్రికల్చర్ అసిస్టెంట్ జి. కృపారాణి, స్టోర్ కార్యదర్శి వి నాగభూషణం, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భారతీయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞు డు ఏపీజే అబ్దుల్ కలాం: ఎమ్మెల్సీ మొండితోక అరు ణ్ కుమార్



నందిగామ జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని శ్రీకరం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మ హోన్నత వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియా డా రు. శాస్త్రవేత్తగానే కాకుండా రాష్ట్రపతిగా దేశానికి ఆ యన అందించిన సేవలు ఎనలేనివన్నారు. భారతదే శపు అత్యున్నత పురస్కారాలైన భారతరత్న, పద్మ విభూషణ్, పద్మభూషణ్, 40 విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్ లతో పాటు ఎన్నో పురస్కా రా లు పొందారని తెలిపారు. దేశాన్ని ఒక వైజ్ఞానిక ప్రబల శక్తిగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చటా నికి కలాం ఎంతో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొ న్నారు .

## కేడీసీసీ బ్యాంక్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీ కా రంలో ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను



విజయవాడ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి తాడిగడ పలోని అన్నే వారి కల్యాణ మండపం నందు కృష్ణాజి ల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన పాలకమండలి ప్ర వ మా ణ స్వీ కా ర మ హోత్సవంలో పాల్గొని నూతన చై ర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తాతినేని పద్మావ తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట ని యోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను పుష్పకుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి: ఎస్సై



ఆగిరిపల్లి , జూలై 27, ప్రజాపాలన (ప్రతినిధి): పోలీస్ స్టేషన్ పరిధి విజయవాడ - నూజివీడు రహదారి పై ,మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ వద్ద గురువారం వాహనదారులకు హెల్మెట్ ధారణపై ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్సై ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ శిరస్త్రాణం విధిగా ధరించాలని ,హెల్మెట్ ధారణ వల్ల ప్రమాద తీవ్రత తగ్గి ప్రాణాలు నిలబడతాయని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు మీ రాకకై ఎదురు చూస్తుంటారని, కావున ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు అతిక్రమించిన వారికి ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా, అపరాధ రుసుము వసూలు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం. DRM /Works/SC/129-139/2023/OT తేది: 25.07.2023**

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 18.08.2023న 14.00గం॥ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

**1. ఇ-టెండర్ నెం.** 129_CR_SC_23_OT **పనిపేరు:** SW 1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట్ స్టేషన్ (కలుపుకొని), కాజీపేట్ కాలనీ ELS కాలనీ (కలుపుకొని), DLS కాలనీ (మినహాయించి), కాజీపేట్ యార్డు & స్టేషన్ పరిధిలో మొ॥గు॥. SW 2) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట్ వద్ద ఎలక్ట్రిక్ లోకో షెడ్ (01.07.2023 నుండి 30.06.2024 వరకు గల కాలానికి). **సుమారు టెండరు విలువ:** (రూ.) 1,57,40,000/-, **బయానా:** (రూ.) 2,28,700/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 30.06.2024 వరకు, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** లేవు.

**2. ఇ-టెండర్ నెం.** 130_CO_SC_23_OT **పనిపేరు:** SC డివిజన్: రైల్వే భూమి సరిహద్దు ప్రణాళికల అప్‌డేటింగ్, పరిష్కరించుట, నిర్మించుట మరియు సర్టిఫికేషన్. **సుమారు టెండరు విలువ:** (రూ.) 75,16,507/-, **బయానా:** (రూ.) 1,50,400/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 09, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** లేవు.

**3. ఇ-టెండర్ నెం.** 131_CO_SC_23_OT **పనిపేరు:** SC కోచింగ్ డిపో: IOH షెడ్ నుండి లోయర్ యార్డు వరకు పాత్‌వే నిర్మించుట మరియు వాషింగ్ సైడింగ్ వద్ద 22x7M (G+1) యొక్క సర్వీసు భవనము నిర్మించుట. **సుమారు టెండరు విలువ:** (రూ.) 1,14,31,863/-, **బయానా:** (రూ.) 2,07,200/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 09, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**4. ఇ-టెండర్ నెం.** 132_S_SC_23_OT **పనిపేరు:** BDCR - సత్తుపల్లి సెక్షన్: Sr.DEN/South/SC సెక్షన్ క్రింద భద్రాచలం రోడ్డు నుండి సత్తుపల్లి స్టేషన్ల మధ్య నూతనంగా వేసిన ట్రాక్ కొరకు ప్రతిపాదిత మరమ్మత్తులు/ మిగిలిన పనులకు సంబంధించి ట్రాక్ మెషిన్ సైడింగ్ కొరకు వాటరింగ్ ఏర్పాట్లు & రీటైనింగ్ వాల్ మరియు అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** (రూ.) 4,55,76,350/-, **బయానా:** (రూ.) 3,77,900/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 12, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**5. ఇ-టెండర్ నెం.** 133_N_SC_23_OT **పనిపేరు:** KZJ-BPQ సెక్షన్: RCC బాక్స్ (ఎయిర్ పుషింగ్ విధానము)తో KZJ-BPQ సెక్షన్‌లోని ఆసీఫాబాద్- రేపల్లివాడ స్టేషన్ల మధ్య కి.మీ. 220/1-219/29 వద్ద వంతెన నెం. 192UP 1x1.82m Arch యొక్క పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదించడమైనది. **సుమారు టెండరు విలువ:** (రూ.) 57,29,360/-, **బయానా:** (రూ.) 1,14,600/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 12, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**6. ఇ-టెండర్ నెం.** 134_N_SC_23_OT **పనిపేరు:** BPQ-KZJ సెక్షన్: PTKP-OPL స్టేషన్ల మధ్య 3వ లైన్‌కి సంబంధించి ప్రతిపాదిత సకలవిధ ట్రాక్ పనులు మరియు భద్రత సంబంధిత పనులు. **సుమారు టెండరు విలువ:** (రూ.) 3,03,96,968/-, **బయానా:** (రూ.) 3,02,000/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 09, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 03 నెలలు లేదా ఒక రుతు పవనము)

**7. ఇ-టెండర్ నెం.** 135_W_SC_23_OT **పనిపేరు:** KHNP-KLBG సెక్షన్: టన్నెల్ అప్రోచెస్ వద్ద సైడ్ డ్రైన్‌లు నిర్మించుట మరియు టన్నెల్‌లో ట్రాలీ రిఫ్యూజీస్ వద్ద టన్నెల్ వాల్స్ పటిష్టపరుచుట. **సుమారు టెండరు విలువ:** (రూ.) 1,53,63,664/-, **బయానా:** (రూ.) 2,26,900/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 06, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**8. ఇ-టెండర్ నెం.** 136_W_SC_23_OT **పనిపేరు:** SW 1) చందానగర్ రైల్వే స్టేషన్ వద్ద 2 నెం.ల లిఫ్ట్ ఏర్పాటు చేయుట. SW 2) లింగంపల్లి (LPI) స్టేషన్ వద్ద PF.2/3 & 4/5 పై 2 నెం.ల ఎస్కలేటర్లు ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** (రూ.) 1,55,15,321/-, **బయానా:** (రూ.) 2,27,600/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 09, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**9. ఇ-టెండర్ నెం.** 137_W_SC_23_OT **పనిపేరు:** SC-WD & VKBPRLI సెక్షన్: మొత్తం 4 (DRR,GGD, ZB,UDGR) స్టేషన్ల వద్ద బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 25 cmకు బల్లాస్ట్ క్యూషన్ పెంపుదల మరియు రీకాప్‌మెంట్‌తో కలుపుకొని PSC5 1540 డెన్సిటీపై స్లీపర్స్‌పై 52kg/90uts (SH) తో ట్రాక్ మెషిన్ సైడింగ్. SW 1) VKB-PRLI సెక్షన్: ZB యార్డ్‌లో km.59/11-12 exg.1x3.0x1.25m RCC బాక్స్ వద్ద వంతెన నెం. 84. జహీరాబాద్ యార్డులో 1x3.0x1.25m ట్రాక్ మిషన్ సైడింగ్‌గా ప్రతిపాదిత పొడిగింపు. SW 2) SC-WD సెక్షన్: DRR యార్డ్‌లో km.90/10-12 exg.1x6.54x3.75m RCC బాక్స్ వద్ద వంతెన నెం. 93. దారూరి యార్డులో ప్రతిపాదిత ట్రాక్ మెషిన్ సైడింగ్ లైన్ కొరకు క్యాస్ట్-ఇన్-సిటు ద్వారా 1x6.54x3.75mRCC గా ప్రతిపాదిత పొడిగింపు. SW 3) SC-WD సెక్షన్: GGD యార్డ్‌లో km . 129/16-18 exg.2x6.10 m RCC స్లాబ్ వద్ద వంతెన నెం. 153. గుల్లగూడ యార్డులో ప్రతిపాదిత ట్రాక్ మెషిన్ సైడింగ్ లైన్ కొరకు క్యాస్ట్-ఇన్-సిటు అబుట్‌మెంట్స్ మరియు పియర్‌తో 2x6.10m ప్రీకాస్ట్ PSC స్లాబ్స్‌గా ప్రతిపాదిత పొడిగింపు. **సుమారు టెండరు విలువ:** (రూ.) 1,36,91,511/-, **బయానా:** (రూ.) 2,18,500/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 09, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**10. ఇ-టెండర్ నెం.** 138_S_SC_23_OT **పనిపేరు:** KZJ-BZA & DKJMUGR సెక్షన్స్: SW 1) WL, MABD, KMT, DKJ, KRA & MUGR వద్ద కాలనీ రోడ్లుకు పునరుద్ధరణ/ రీప్లేస్‌మెంట్. SW 2) KRA – నీటి సరఫరా ఏర్పాట్లు అభివృద్ధి చేయుట. SW 3) MUGR – సిబ్బంది క్వార్టర్లకు ప్రతిపాదిత మరమ్మత్తులు. SW 4) DKJ స్టేషన్ యార్డు వద్ద మాన్‌సూన్ రిజర్వుడ్ యొక్క అత్యవసర సరఫరా. **సుమారు టెండరు విలువ:** (రూ.) 2,14,43,989/-, **బయానా:** (రూ.) 2,57,300/-, **పూర్తి చేయవలసిన కాల వ్యవధి నెలలలో:** 12, **నిర్వహణ కాల వ్యవధి నెలలలో:** 36.

**11. ఇ-టెండర్ నం.** 139_S_SC_23_OT, **పని పేరు:** KZJ-BZA సెక్షన్: SW 1) MABD: SSE/P.Way/MABD & SS/MABD కొరకు టైపు-4 క్వార్టర్ల నిర్మాణము (02 యూనిట్లు). SW 2) WL & KDM: సిబ్బంది క్వార్టర్లకు మరమ్మత్తుల ప్రతిపాదన. SW 3) NKD: సిబ్బంది క్వార్టర్లకు మరమ్మత్తుల ప్రతిపాదన. SW 4) KZJ-BZA & DKJ-MUGR సెక్షన్లు: WL, MABD, KDM, NKD, PPY, KRA & LC No. 8MTల వద్ద బోరుబావులు, WL & MABD ల వద్ద పాత జీఆర్‌పి ట్యాంకులు మరియు MUGR వద్ద తుప్పు పట్టిన పైప్‌లైన్ల మరమ్మత్తులు/ పునర్నిర్మాణము. **టెండరు యొక్క అంచనా విలువ:** (రూ) 2,55,30,166/-. **ధరావత్తు:** (రూ) 2,77,700/-. **కాల పరిమితి నెలలలో:** 12. **నిర్వహణ సమయం నెలలలో:** 36.

1) టెండరుదారులు కేవలం ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. ఔత్సాహిక టెండరుదారులు ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపులు/ BGల ద్వారా మాత్రమే డిపాజిట్ చేయవలసిందిగా కోరడమైనది.
3. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా టెండరును రద్దు చేయుటకు రైల్వే వారికి పూర్తి హక్కులు కలవు.
4. ఔత్సాహిక టెండరుదారులు GSTIN గుర్తింపు నంబరు పొంది మరియు వారి ఆఫర్లతో పాటు దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

**Sr.DEN/Co-ord/ సికింద్రాబాద్**

**ఇ-టెండర్ ప్రకటన నం. ELS/BZA -eTN-05-2023-24, తేది: 25.07.2023**

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు ఈ క్రింది సంతకముదారు క్రింది పనుల కొరకు తేది: 18.08.2023న 15.00 గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**1. టెండర్ నం.** B/E.221/TRS/RC/488 E-tender No. ELS-BZA-eTN-05-2023-24, తేది: 25.07.2023, **పని పేరు:** విజయవాడ ఎలక్ట్రిక్ లోకో షెడ్ వద్ద ఎలక్ట్రికల్ పనులతో కూడి బిజి ఎలక్ట్రిక్ లోకో మోటివ్‌ల యొక్క హిటాచి ట్రాక్షన్ మోటార్లు. HS-15250Aల మరమ్మత్తు/ఓవర్ ఆయిలింగ్. పరిమాణము: 06 నంబర్లు. **కాల పరిమితి:** 12 నెలలు. **టెండరు విలువ (రూ)** 60,00,654/- (జీఎస్‌టి 18%తో కలుపుకొని). **ధరావత్తు** (రూ): 1,20,000/-. **టెండరు పత్రము ధర:** 0/-. **టెండరు ముగింపు తేదీ & సమయం:** 18.08.2023న 15.00 గం॥లకు.

1) ఔత్సాహిక టెండరుదారులు టెండరులోని ఏవైన మార్పులు/సవరణల కొరకు టెండరు ముగింపు తేదీకి ముందుగా మా వెబ్‌సైట్ www.ireps.gov.inను సందర్శించవలసిందిగా కోరడమైనది.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRS) ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ**
A1163

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


# పేద విద్యార్థులకు బాసటగా జగనన్న విదేశీ విద్యా దీవెన: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, కలెక్టరేట్ జూలై 27 ప్రజాపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి "జగనన్న విదేశీ విద్యా దీవెన " కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి వీసీలో పాల్గొన్నారు. జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం క్రింద గత ఏడాది లబ్ధిదారులైన 19 మంది విద్యార్థులకు రెండో విడత రు.2,29,65,000/ తో పాటు 2023-24 సం. 10 మంది విద్యార్థులకు మొదటి విడత రు.1,68,42,000/- కలిపి మొత్తం 29 మంది విద్యార్థులకు రూ.3,98,07,000/- విడుదల చేస్తూ నమూనా చెక్కు పంపిణీ గావించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాల్లో ఉత్తమ విశ్వవిద్యాలయాల్లో చదవగలిగే ప్రతిభ ఉండి పేదరికం కారణంగా చదువుకోలేని విద్యార్థులకు గరిష్టంగా రు.1.25 కోట్ల వరకు ఫీజు రియంబర్స్మెంట్ నాలుగు విడతల్లో ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద చెల్లిస్తుందని, ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని అన్నారు.విదేశాల్లో చదువు తామని కలలో కూడా అనుకోలేదు జగనన్న విదేశీ విద్య దీవెన పథకం లబ్ధిదారులైన విద్యార్థులు విదేశాల్లో చదువుతామని తాము కలలో కూడా అనుకోలేదని, విదేశీ విద్యను సాకారం చేసిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఘంటసాల మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన గొరిపర్తి శివరాం తాను సామాన్య కుటుంబం నుంచి వచ్చానని తన తండ్రి రైతు, విదేశాల్లో చదివే స్తోమత మాకు లేదు అయితే జగనన్న ప్రభుత్వం విదేశీ విద్యా దీవెన పథకం మంజూరు చేయడంతో తన ఆశలు చిగురించాయని, యూఎస్ఏ లో న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో ఎమ్మెస్ చేయనున్నట్లు తెలిపారు కోర్సు ఫీజు మొత్తం 1.09 కోట్ల రూపాయలు కాగా మొదటి విడతగా 27.30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తన జీవితంలో ఊహించని పరిణామం అని అన్నారు.గన్నవరం నియోజకవర్గం తేలప్రోలు గ్రామానికి చెందిన మరో విద్యార్థి కర్రీ సాయికిరణ్ న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్లో ఎమ్మెస్ సీటు పొందానని, జగనన్న విదేశీ విద్య దీవెన పథకం మంజూరుకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఉత్తమ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందినందున తమ అర్హత మేరకు ప్రభుత్వం విదేశీ విద్య దీవెన పథకం మంజూరు చేసిందని అన్నారు. విదేశీ విద్య కల సాకారం చేసిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్పర్సన్ బొర్ర నాగలక్ష్మి దుర్గ భవాని, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు, జిల్లా బీసీ సంక్షేమాధికారి శ్రీనివాసరావు, లబ్ధిదారులైన విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 'భారతరత్న" పురస్కారాన్ని అబ్దుల్ కలాంకు ఇచ్చి దేశం తనను తాను గౌరవించుకుంది

## కలాం ప్రాధాన్యత యిచ్చిన విద్య, వైద్య రంగాలకు జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు
## సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు







విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : "భారతరత్న" పురస్కారాన్ని అబ్దుల్ కలాంకు ఇచ్చి దేశం తనను తాను గౌరవించుకుందని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. ఫిలాంత్రఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాలులో జరిగిన ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. శాస్త్ర వేత్తగా, అధ్యాపకుడిగా, సామాజికవేత్తగా కలాం దేశ విదేశాల్లో ప్రఖ్యాతిగాంచారని ఆయన కొనియాడారు. రాష్ట్రపతి గా కంటే రాజనీతిజ్ఞునిగా కలాం వ్యవహరించారన్నారు. మిస్సైల్ లాంచింగ్ వెహికల్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచి " భారత దేశపు మిస్సైల్ మాన్'' గా ప్రసిద్ధులయ్యారని పేర్కొన్నారు. బాల్యంలో తాము పత్రికల పంపిణీని చేపట్టి న సంగతిని ఆయన స్వయంగా తెలపడం జరిగిందన్నారు. క్షిపణి ప్రయోగ వాహకాలను విజయవంతంగా రూపొందించడంతో పాటు, వైద్య రంగంలో, హృద్రోగ బాధితులకోసం "కలాం- రాజు" స్టెంట్" , కలాం - రాజు టాబ్లెట్ (కంప్యూటర్) వంటి పరికరాల్ని రూపొందించారన్నారు. ప్రజల రాష్ట్ర పతి గా పేరొందిన కలాం అనుక్షణం ప్రజల అభివృద్ధి ని కాంక్షించారన్నారు. రాష్ట్ర పతి పదవి తరువాత తమ జీవిత చివరి క్షణాల వరకు కలాం బోధన రంగంలో విజిటంగ్ ప్రొఫెసర్ గ బాధ్యతలు నిర్వహించారన్నారు. పరిశోధన రంగంతో పాటు నిరంతరం విద్య, వైద్య రంగాలకు కలాం ప్రాధాన్యత యిచ్చారన్నారు. కలాం ప్రాధాన్యత యిచ్చిన విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి పరిపాలనలో అత్యంత ప్రాధాన్యం దక్కుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేసారు. విద్యా రంగాన్ని ఆధునిక అవసరాలకు తగినట్లు సంస్కరించడం తో పాటు, నాడు - నేడు లో భాగంగా దశల వారీగా రాష్ట్రం లోని పాఠశాలలను అభివృద్ధి చేస్తోన్న విషయం విస్మరించలేనిదని ఆయన అన్నారు. అయితే, కొన్ని పత్రికల్లో గత రెండు దశల్లోను అభివృద్ధికి నోచుకోని పాఠశాల ఫోటోలు ప్రచురించి ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఇది గర్హనీయమని ఆయన అన్నారు.వై.ఎస్.ఆర్ ఇంటలెక్టువల్ ఫోరం అధ్యక్షులు శాంత కుమార్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్త మాత్రమే కాకుండా, మానవ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే నాయకుడని అన్నారు.

ఒక నాయకుని వ్యక్తిత్వం ఆ ప్రాంత పాలన పరిస్థితుల్ని ప్రభావితం చేస్తుందని ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతోన్న భారత్ పై ప్రశ్నించిన ఒక బాలికను కుటుంబ సమేతంగా తమ రాష్ట్రపతి పదావీ స్వీకారానికి ఆహ్వానించిన గొప్ప స్నేహ శీలి కలాం అని వివరించారు. సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ మాట్లాడుతూ సర్వమతసహనాన్ని ఉద్బోధించిన మహా నేత కలాం అని అన్నారు. కలాం ఒక పరిశోధకుడు, ఒక అధ్యాపకుడు, ఒక స్వప్నికుడు అని, కలలను కనండి, వాటిని నిజంచేసుకునేలా కృషి చేయండి అని పిలువునిచ్చిన మహా దార్శనికుడు అని ఆయన అన్నారు. భీమవరం కు చెందిన శ్రీ చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతులు నిర్వహించడం ద్వారా వారిని భవిష్యత్ తరాలు మరిచి పోకుండా చేయడం చాల అవసరమని అన్నారు. సమాజ సేవలో అనునిత్యం తలమునకలై పీడిత, తాడిత జనులకు సేవలు అందిస్తోన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ సేవను నిరంతరం కొనసాగించాలని ఆయన కోరారు. "మిస్సైల్ మాన్" అవార్డు పొందిన వారికి ఆయన అభినందనలు తెలిపారు.సభకు శ్రీ శ్రీ అంతర్జాతీయ కళా పీఠం అధ్యక్షులు డా. కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించారు. ఫిలాంత్రఫిక్ సొసైటీ అధ్యక్షులు డా. అద్దంకి రాజా అతిథుల్ని ఆహ్వానించారు. వివిధ జిల్లాలకు చెందిన పలు రంగాల్లో విశేష సేవలనందించిన అవార్డు గ్రహీతలు ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

# మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి: కొండ శీను డిమాండ్ ...



గోకవరం.జులై 27 ప్రజా పాలన: మణిపూర్ లో భారతదేశం సిగ్గుతో తలవంచుకునేలా అక్కడ ఉన్నటువంటి గిరిజన మహిళలను అతి దారుణంగా నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి చంపేసినటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అక్కడ ఉన్నటువంటి బిజెపి ముఖ్యమంత్రి భారత దేశ ప్రధాని ఆ ఘటనకు బాధ్యత వహించాలని పార్లమెంట్లో చర్చించమని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తే దానికి ఎటువంటి సమాధానం చెప్పని ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ప్రతిపక్ష పార్టీలన్నీ అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తే ఇంత దారుణమైన సంఘటన జరిగిన అవిశ్వాస తీర్మానానికి బిజెపి పార్టీకి మద్దతు ప్రకటించిన వైసిపి టిడిపి పార్టీలు ఎటువంటి పార్టీలు ఒకసారి ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను ఒక పత్రికా ప్రకటనలు తెలియజేశారు భారతదేశ ప్రజల తరపున పోరాడుతున్న రాహుల్ గాంధీ గారికి ప్రజలందరూ మద్దతు ఉందని ఇప్పటికైనా ఈ యొక్క నియంత పరిపాలన మాని ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికైన ప్రభుత్వాలు కులాలకి మతాలకి అతీతంగా ప్రభుత్వం నడపాలని తక్షణమే మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శీను డిమాండ్ చేశారు

# "జగనన్న విదేశీ విద్యా దీవెన"



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి.)ప్రపంచంలోనే టాప్ యూనివర్సిటీలో చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం కారణంగా చదువుకోలేని విద్యార్థులకు బాసటగా నిలబడుతూ వారి విదేశీ విద్యకయ్యే పూర్తి ఫీజు భరిస్తున్న జగనన్న ప్రభుత్వం అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతురులకు రూ. కోటి వరకు 100% ఫీజు రీయింబర్స్మెంట్ అయిదుతుంది. ఈ విడతలో అర్హులైన 357 మంది విద్యార్థులు రూ. 45.53 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోందని అన్నారు.గురువారం తాడేపల్లి తన క్యాంపు కార్యాలయం నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో బటన్ నొక్కి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి .పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , సాంఘిక సంక్షేమశాఖ డీడీ ఓబుల నాయుడు , బీసీ సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన సంక్షేమశాఖ అధికారి, వివిధ సంక్షేమశాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పల్నాడు జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం సంబంధించి 2022-23 సంవత్సరానికి సంబంధించి 18 విద్యార్థులు, 2023-24 సంవత్సరానికి సంబంధించి 2 మొత్తం 20 మంది విద్యార్థులకు 1,87,13,131 రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు తెలిపారు.



# విద్యుత్ ఉద్యోగుల నిరసన



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 27 ( ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నర్సరావుపేట విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు అందరూ భోజ విరామసమయం లో నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు.విద్యుత్ ఉద్యోగులకు సంబందించిన వేతన సవరణ అంశము ఏప్రిల్ 2022 నుండి పెడింగ్ లో ఉన్నది. విద్యుత్ యాజమాన్యం దఫ ధఫా లుగా జె. ఎ. సి తో చర్చలు జరిపినా కూడా వేతన సవరణ అంశం సఫలీకృతం కాలేదు.అందుకే విద్యుత్ శాఖ లో పనిచేసే అధికారులు కార్మికులు ఒక్కటిగా యాజమాన్యం కి యాజీటేషన్ నోటీసు ఇచ్చిన దరిమిలా ఈరోజు రేపు భోజన విరామం సమయం లో తమ నిరసన తెలుపు తున్నాము అని జె. ఎ. సి నాయకులు తెలిపారు. ఈ యొక్క నిరసన కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం సిబ్బంది, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ టౌన్ కార్యాలయం సిబ్బంది, అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం వన్, టూ, రూరల్ కార్యాలయం సిబ్బంది, ఈ. ఆర్. ఓ కార్యాలయం సిబ్బంది తో పాటు అధికారులు తమ నిరసన ప్రదర్శించారు.

# ఆదర్శ శిఖరం అబ్దుల్ కలాంకు ఘన నివాళి అర్పించిన జన సైనికులు




నరసరావుపేట : జూలై 27 ( ప్రజాపాలన ప్రతినిధి): దేశం గర్వపడే సైంటిస్టుగా , పదవికి వన్నెతెచ్చిన రాష్ట్రపతిగా, కష్టపడి పైకొచ్చిన విజేతగా, సమాజ హితాన్ని కోరుకున్న మహనీయుడిగా, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియాగా కొనియాడబడుతున్న అబ్దుల్ కలాం అన్ని అంశాలలోనూ ఆదర్శ శిఖరమని నరసరావుపేట జనసైనికులు అన్నారు. గురువారం స్వర్గీయ అబ్దుల్ కలాం 8 వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కలాం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ , అష్రుఫ్ , గోవిందు , సాంబశివ రావు , ఈశ్వర్ , శ్రీకాంత్, కొండ , బాషా , నారదాసు , పాల్గొన్నారు.



# టాలీవుడ్ కి మరో తెలుగమ్మాయి ప్రణవి!

యూ ట్యూబర్ వైష్ణవి 'బేబి' సక్సెస్ తో మరోసారి తెలుగమ్మాయిల అంశం నెట్టింట చర్చకొస్తుంది. సినిమా సక్సెస్ లో భాగంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తెలుగు అమ్మాయిలు టాలీవుడ్ కి రావాలి..మేమున్నాం ..సహకరిస్తాం అంటూ భరోసా కల్పిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారిన సంగతి తెలిసిందే. ఇలా ఓ స్టార్ హీరో తెలుగు అమ్మాయిల్ని ఉద్దేశించి మాట్లాడటం అన్నది చరిత్రలో ఇదే తొలిసారి. టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోలున్నారు. కానీ వాళ్లెవ్వరు తెలుగు అమ్మాయిల్ని ప్రోత్సహిస్తూ ఇలా మాట్లాడింది ఎక్కడా లేదు. తెలుగు నటుల్ని ఎంకరేజ్ చేసింది కూడా లేదు. అలాంటి తరుణంలో బన్నీ వ్యాఖ్యలు తెలుగు అమ్మాయిల్లో కొండంత అండగా నిలిచాయి. పరిశ్రమకి రావాలి అన్న ఓ ఉత్సాహాన్ని కల్పించాయి. మరి మన దర్శక-నిర్మాతలు-హీరోలు తెలుగు అమ్మాయిలకు ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాలి. తాజాగా బ్రహ్మాజీ తనయుడు సంజయ్ రావు నటిస్తోన్న 'స్లమ్ డాగ్ హస్బెండ్' సినిమాతో మరో తెలుగమ్మాయి ప్రణవి మానుకోండ హీరోయిన్ గా పరిచయమవుతోంది. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తన డెబ్యూని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'తెలుగమ్మాయిని కావడమే నాకున్న బలం. తెలుగుదనం ఉట్టిపడేలా తెరపై కనిపించాలన్నా.. ఆ పాత్రలకు తగ్గట్టు నటనలో సహజత్వం కనిపించాలన్నా అది మనకు మాత్రమే సాధ్యం. చిన్ననాటి నుంచి సినిమాలంటే ఇష్టం. అనుష్క నటించిన 'అరుంధతి' లో డైలాగులు అద్దం ముందు నుంచుని ప్రాక్టీస్ చేసే దాన్ని. నటన అంటే అమ్మకి కూడా చాలా ఇష్టం. వాళ్ల ప్రోత్సాహం వల్లే ఇక్కడి వరకూ రాగలిగాను. అంతకు మించి! చిన్న నాటి నుంచి ఆడిషన్స్ ఇవ్వడం మొదలు పెట్టాను. 'రోటీన్ లవ్ స్టోరీ'..'ఉయ్యాల జంపాల' తో గుర్తింపు వచ్చింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి ఆఫర్లు



వచ్చాయి. సీరియల్స్‌లోనూ లీడ్‌గా చేశాను. కానీ నాకు సినిమాలంటే ఇష్టం. అందుకే ఇటు వైపు వచ్చాను. కళ్యాణ్ రామ్ గారి 'అమిగోస్'లోనూ నటించాను. నేను చేసిన రీల్స్ ద్వారా అవకాశాలు వచ్చాయి. ఈ సినిమాలో సినిమాలో మౌనిక అనే యువతి పాత్రలో నటించా. తన పెళ్లి ఎలా జరిగింది. తన భర్త కథేమిటి? అన్నది తెరపైనే చూడాలంటోంది. ఎంతగా నవ్విస్తుందో? అదే స్థాయిలో భావోద్వేగాల్ని పంచే కథ ఇది' అని అంది.

# టిల్లు స్క్వేర్" ఫస్ట్ సింగిల్ కి సూపర్ రెస్పాన్స్!




టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో, మల్లిక్ రామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న కామెడీ ఎంటర్టైనర్ టిల్లు స్క్వేర్. ఈ చిత్రం లో బబ్లీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తుంది. సితార ఎంటర్ టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాల పై నాగ వంశీ, సాయి సౌజన్య లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా కి రామ్ మిరియాల, శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ టికెట్ ఏ కొనకుండా పాటను మేకర్స్ నిన్న రిలీజ్ చేశారు. ఈ పాటకి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ 3 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. త్వరలో థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# మాస్ మీల్స్ తో ఎంటర్టైనింగ్ గా "భోళా శంకర్" ట్రైలర్.!




మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భోళా శంకర్" కోసం మెగా ఫ్యాన్స్ మంచి ఆసక్తిగా అయితే ఎదురు చూస్తున్నారు. ఇక ఈ అవైటెడ్ చిత్రం నుంచి లేటెస్ట్ గా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ చేతులు మీదగా ట్రైలర్ కట్ ని రిలీజ్ చేశారు.మరి ఈ ట్రైలర్ అయితే అదిరే లెవెల్లో ప్రామిసింగ్ గా ఉందని చెప్పాలి. సినిమాలో మెహర్ తమ మార్క్ ఎక్స్ పీరియర్స్ ని చూపించినట్టుగా అనిపిస్తుంది. ఇక ఈ ట్రైలర్ అయితే అవుట్ అండ్ అవుట్ కంప్లీట్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉంటుంది అని అర్ధం అయిపోయింది. మెగాస్టార్ తనదైన స్వాగ్ అండ్ సాలిడ్ యాక్షన్ తో అయితే అదరగొట్టగా వీటితో పాటుగా మంచి కామెడీ కూడా కనిపిస్తుంది. అలాగే సాంగ్ విజువల్స్, ఎమోషన్స్ సహా తమన్నా, కీర్తి సురేష్ లపై కూడా మంచి సీక్వెన్స్ లు చూపించారు. ఓవరాల్ గా అయితే ఓ మెగా ఎంటర్టైనర్ తో మెగాస్టార్ మరోసారి రాబోతున్నారు అని చెప్పాలి. ఇక ఈ ట్రైలర్ లో మహతి సాగర్ స్కోర్ బాగుంది. ఇక ఫైనల్ బిట్ లో చిరు పవర్ స్టార్ ని ఇమిటేట్ చెయ్యడం స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పొచ్చు. మరి ఈ ఆగస్ట్ 11న అయితే ఈ భోళా శంకరుడు తాండవం ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# వాళ్ల ఆన్ స్క్రీన్ రొమాన్స్ కోసం వీళ్లు ఈగర్ గా వెయిటింగ్..!

హీరో హీరోయిన్ కాంబినేషన్ లో హిట్ పడినా.. ఆ ఇద్దరి కెమిస్ట్రీ బాగా వర్క్ అవుట్ అయినా ఆడియన్స్ కి ఆ జోడీ మీద స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ప్రస్తుతం అలాంటి జోడీ ఎవరు అంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అని తెలిసిందే. గీత గోవిందంతో ఇద్దరు సూపర్ హిట్ కొట్టగా ఆ సినిమాతో ఇద్దరికి స్టార్ డం వచ్చింది. ఆ సినిమా టైం లోనే క్లోజ్ అయిన వారిద్దరు డియర్ కామ్రెడ్ తో మరోసారి జత కట్టే సరికి ఇంకాస్త క్లోజ్ అయ్యారు. విజయ్ దేవరకొండ రష్మిక ల డియర్ కామ్రేడ్ కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కానీ వీళ్ల రిలేషన్ షిప్ ని స్ట్రాంగ్ చేసిందని తెలుస్తుంది. విజయ్ రష్మిక ఇద్దరి మధ్య ఏదో సంథింగ్ సంథింగ్ జరుగుతుందని అందరు చెప్పుకుంటున్నారు. ఇద్దరు కలిసి



సీక్రెట్ గా హాలిడే ట్రిప్ కి వెళ్లడం.. కలిసి తిరగడం అన్నీ తెలుస్తున్నా ఇద్దరు కూడా తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదన్నట్టుగానే ప్రవర్తిస్తుంటారు. అంతేకాదు విజయ్ తమ్ముడు ఆనంద్ దేవరకొండ సినిమాలకు రష్మిక డైరెక్ట్ గా సపోర్ట్ చేస్తూ వస్తుంది. అయితే వీరిద్దరి ఆఫ్ స్క్రీన్ రిలేషన్ షిప్ ఏదైనా మళ్లీ వీరిద్దరిని కలిసి ఆన్ స్క్రీన్ పై చూడాలని రౌడీ ఫ్యాన్స్ కోరుతున్నారు.విజయ్ తో గీత గోవిందం, డియర్ కామ్రేడ్ రెండు సినిమాలు చేసిన రష్మిక ఆ తర్వాత మళ్లీ జత కట్టలేదు. విజయ్ రష్మికలను కలిసి మళ్లీ తెర మీద చూడాలని ఫ్యాన్స్ తెగ ఆరాటపడుతున్నారు. అయితే రష్మికతో మళ్లీ నటించడం జరిగితే అది ఇద్దరి కెరీర్ కి మరో బెస్ట్ హిట్ ఇచ్చే కథ అయితేనే చేయాలని అనుకుంటున్నారట. విజయ్ చెబితే తన సినిమాలో రష్మిక చేస్తానంటుంది కానీ ఇద్దరి జోడీకి కొంత క్రేజ్ ఉంది కాబట్టి దానికి తగినట్టుగా కథ కోసం ఎదురుచూస్తున్నారట. ప్రస్తుతం విజయ్ ఖుషి చేస్తున్నాడు. ఆ సినిమా తర్వాత పరశురాం తో సినిమా సెట్స్ మీద ఉంది. ఆ సినిమాలో ఆల్రెడీ మృణాల్ తో రొమాన్స్ చేస్తున్నాడు. ఇక మరోవక్క గౌతం తిన్ననూరి సినిమాలో శ్రీ లీల హీరోయిన్ గా ఓకే అయ్యింది. ఈ రెండు సినిమాల తర్వాత విజయ్ చేసే సినిమాకు ఏమైనా రష్మిక పనిచేసే అవకాశం ఉంది. మరి ఆ సినిమా ఎవరి డైరెక్షన్ లో వస్తుంది. విజయ్ రష్మిక ఈసారి ఎలాంటి కథతో వస్తారన్నది చూడాలి.

# నాని "హాయ్ నాన్న" నుండి లేటెస్ట్ అప్డేట్



నేచురల్ స్టార్ నాని మరియు మృణాల్ ఠాకూర్ కొత్త దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్న హాయ్ నాన్న అనే ఎమోషనల్ డ్రామా చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 21, 2023న అన్ని ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్ వీడియో సినీ అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ పొందింది. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే, మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం కొనసాగుతున్న షెడ్యూల్‌లో తన పాత్ర కి సంబందించిన చిత్రీకరణను పూర్తి చేసింది. త్వరలో తదుపరి షెడ్యూల్‌లో చేరనుంది. ఈ సినిమాలో ఆమె యష్నా అనే క్యారెక్టర్‌ని పోషిస్తోంది. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బేబీ కియారా ఖన్నా కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రానికి హృదయం, ఖుషి ఫేమ్ హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.

# సూపర్ స్టార్ సినిమాలో నాని.. లక్కీ ఛాన్స్

నేచురల్ స్టార్ నాని పరిచయం అవసరం లేని పేరు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇటీవల దసరా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమా రూ.100కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయింది. కాగా, తాజాగా నాని మరో లక్కీ ఛాన్స్ దక్కింది. ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా లో నటించే అవకాశం నాని దక్కించుకోవడం విశేషం. రజనీకాంత్ కొత్త చిత్రంలో మన తెలుగు హీరో నాని ప్రత్యేక పాత్రలో కనించబోతున్నారు. ఈ మేరకు మాటలు జరిగి ఎగ్రిమెంట్ అయ్యిందని సమాచా



రం. అది గెస్ట్ రోల్ కాదని సినిమా కథను మలుపు తిప్పే పాత్ర అనే ప్రచారం మొదలైంది. ఇటీవల సూర్య జై భీమ్ మూవీ ఎంత హిట్ అయ్యిందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఆ డైరెక్టర్ టీజే జ్ఞానవేల్‌తో రజనీకాంత్ సినిమా చేయబోతున్నాడు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ రోల్ కోసం నాని కంటాక్ట్ చేయగా, ఆయన చేయడానికి ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందించనున్నారు. ఇక, 2024లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. కాగా, నాని గతంలో రజినీకాంత్ తో కలిసి పనిచేయడం తన డ్రీమ్ అంటూ చెప్పడం విశేషం.

ఇప్పుడు ఆయన డ్రీమ్ రియల్ కాబో తోంది. ఈ వార్త నాని ఫ్యాన్స్ ని కూడా చాలా ఖుషీ చేస్తోంది. ఇదిలా ఉండగా, నాని ప్రస్తుతం తన 30వ సినిమా హాయ్ నాన్న షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. వైరా ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరు కూరి, విజయేందర్‌రెడ్డి తీగల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీతారామం బ్యూటీ మృణాల్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.